ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

జనవరి 20, 2008

కథా నిలయం
శ్రీకాకుళం



వందేళ్లు - వంద డాలర్లు

హ్యాపీ బర్త్‌డే

(జనవరి-20నుంచి జనవరి-26 వరకు)

జయసూర్య చంద్రుడు
5సం॥, జనవరి-20
దేవి-ఎం.ఎస్.వాసు
డోర్నకల్-వరంగల్

సాయితరుణ్-శివాని
5సం॥, జనవరి-21-3సం॥
స్వరూప-శ్రీనివాసరావు
లెనిన్‌నగర్-ఖమ్మం

వి. అన్విత
1సం॥, జనవరి-21
సుమలత-విజయ్‌కుమార్
రాణిగారితోట-విజయవాడ

ఎం. మేఘన
3సం॥, జనవరి-20
జ్యోతి-బాబురావు
అంబేద్కర్‌నగర్-జనగాం



సానియామిర్జా
మోహ తాయిర్-అంజుమ్
శంషాబాద్-రంగారెడ్డి

ఎ.శ్రీమాన్
3సం॥, జనవరి-2005
మహేశ్వరి-మహేష్
ఎర్రగడ్డ-హైదరాబాద్

జహ్నవి ప్రియ
7సం॥, జనవరి-2001
సునీతారాణి-రమేష్
మెట్టుగూడ-సికింద్రాబాద్

ఎ. దీపిసిక
5సం॥, జనవరి-2003
మహేశ్వరి-మహేష్
ఎర్రగడ్డ-హైదరాబాద్

ఎ. వెంకటశివమూర్తి
3సం॥, జనవరి-17
సంతోషికుమారి-సత్యనాగరాజు
రాజీవ్‌నగర్‌కాలనీ-విజయనగరం

జి. వైష్ణవి
3సం॥, జనవరి-2005
స్వప్న-పవన్‌కుమార్
మెట్టుగూడ-సికింద్రాబాద్

యశ్వల్‌కుమార్
1సం॥, జనవరి-21
విజయ-మహేష్
తాటిపాముల-నల్లగొండ

జి. సౌమ్య-భగత్
మాధవి-నర్సింహ్మ
తిప్పాయిగూడ-రంగారెడ్డి



విలువల్ని పెంచే సాహిత్యం, సినిమాలు రావాలి

మన అతిథి

పేరు : అక్కినేని కుటుంబరావు
పుట్టినతేది : 1946, మే 5
జన్మస్థలం : గుడివాడ దగ్గర - చౌటపల్లి
తల్లిదండ్రులు : కోటమ్మ, శ్రీరంగనాయకులు
ప్రస్తుత నివాసం: హైదరాబాద్
వృత్తి/ ప్రవృత్తి : రచనలు చేయడం, చదవడం, సినిమాలు, టీవీ కథలకు దర్శకత్వం వహించడం
రచనలు : స్వరాజ్యం, వేణుగానం, కార్మిక గీతం, మోహనరాగం, చేదు పాట(నవలలు), భద్రం కొడుకో (సినిమా నవల), పనివాడితనం (కథల సంపుటి)
దర్శకత్వం : భద్రం కొడుకో, తోడు, పాతనగరంలో పసివాడు, గులాబీలు, అమూల్యం- సినిమాలకు, 15 టెలిఫిల్మ్‌లకు దర్శకత్వం.
నిర్మాత : ప్రసిద్ధ గాంధీ (ఆంగ్ల) తెలుగు డబ్ చిత్రం, టీవీకి వెయ్యికి పైగా
ఇష్టమైన రచయితలు, దర్శకులు: చలం, కొకు, శ్రీశ్రీ, గోర్కీ, సత్యజిత్‌రే, చార్లీ చాప్లిన్
నచ్చిన పని : బాలలకోసం సినిమాలు తీయడం
అవార్డులు : సినిమాలకు జాతీయ అవార్డులు రెండు, రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డులు - 15
ఇష్టం : ఇతరులకు ఉపకారం చేయడం, చేసే వారిని ఇష్టపడటం
ఇష్టపడనిది : ఇతరులకు అపకారం చేసి తద్వారా తాను ఆనంద పడటం
లక్ష్యం : స్నేహంతో ప్రేమతో బతకాలని... ఇతరులకు చేతనైనంత ఉపకారం చేయాలని...

ప్రపంచీకరణ నేపథ్యంలో నేటి యువత విదేశీ సంస్కృతిలోని చెడుని స్వీకరించినంతగా మంచిని స్వీకరించడం లేదు. ప్రతి సంస్కృతిలో మంచి చెడు సమ్మిళితంగా ఉండటం సహజం. మన దేశ సంస్కృతిలోని చెడును కూడా మనం వ్యతిరేకించాల్సిందే. చాలా సందర్భాల్లో సంస్కృతిలోని వికృత చేష్టల్నే అనుసరించడం బాధగా అన్పిస్తుంది.

ప్రపంచీకరణ గేట్లు ఒక్కసారిగా తెరచుకోవడంతో ఓ ఉప్పెనలా విదేశీ సంస్కృతి మన దేశంలో వచ్చి చేరింది.

ఐతే ఈ పరిస్థితి ఇలా ఎంతో కాలం కొనసాగదని, ఉప్పెన ఉధృతి తగ్గాక నిర్మలమైన సంద్రంలా, భవిష్యత్‌లో కొత్త తరం తప్పక సంస్కృతి సంప్రదాయాల్లోని విశిష్ట లక్షణాల్నే ఆహ్వానించే ఉన్నతస్థాయికి వచ్చి తీరుతుందని నా ప్రగాఢ విశ్వాసం. ప్రపంచీకరణ అసమానతల్ని సృష్టిస్తుంది కాబట్టి దాన్ని వ్యతిరేకించాల్సిందే. నేడు సినిమాలు తీసేవారు ఓసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. తాము తీసే సినిమాను పిల్లలు హర్షిస్తారా?, సమాజానికి ఉపయోగపడుతుందా అని ప్రశ్నించుకోవాలి. కుళ్లును యువత మెదళ్లలో నింపక మంచిని ఏ కాస్తంతైనా పెంచేలా, కనీసం నవ్వించే సినిమాలైనా తీయాలి. సాహిత్యంలోనూ, సినిమాల్లోనూ వ్యాపార దృక్పథం, విలువల్తో కూడిన దృక్పథం ఈ రెండు ప్రతి సమాజంలోను సమాంతరంగా పయనిస్తుంటాయి. నేను విలువల్తో కూడిన సాహిత్యాన్ని, సినిమాని ఇష్టపడతాను, వాటినే సృష్టిస్తాను. యువతరం కూడా మంచి వ్యక్తిత్వం వైపుగా పయనించాలని కోరుకుంటాను.

అక్కినేని కుటుంబరావు

ఈ సంచికలో....

టపా	...	2
విజ్ఞాన వీచిక	...	4
సీరియల్	...	8
మనసా... తెలుసా...	...	10
సినిమా కబుర్లు	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
ఆరోగ్యం	...	17

ఇంకా...

మంచిపుస్తకం ...6

పురాతన నామాల ఫ్లాష్‌బ్యాక్

సమ్‌థింగ్ స్పెషల్... 3

బాలలు...సాహస బాలలు

లాహిరి లాహిరిలో	...	20
సలహాలు	...	22
రుచి	....	23
నవ్వుల్ పువ్వుల్	...	24

కథ ... 18

చేదు ఫలం





ఆసక్తికరం

ఈ వారం ముఖచిత్ర కథనంలో భూగర్భ రైళ్ళ గురించిన ఎన్నో ఆశ్చర్యకరమైన... ఆసక్తి కరమైన విషయాలు తెలుసుకున్నాం. బాలనేస్తాలులో గ్రీటింగ్ కార్డు తయారు చేసే విధానం గురించి చాలా చక్కగా వివరించారు. యర్నాగుల సుధాకరరావుగారి 'కమలమ్మగారి క్షమాపణలు' కథ చాలా బావుంది. 'పిట్ట కొంచెం కూత ఘనం' ఫీచర్ చాలా బాగుంది. ఇలాంటి కథనాలు చిన్న పిల్లలలో దాగివున్న ప్రతిభను వెలికితీయటానికి, స్ఫూర్తిదాయకంగా ఉంటాయి. 'అందం' కథ నీతిని బోధించే విధంగా ఉంది.

ఎస్. వేణుగోపాల్, కరీంనగర్.

ఆ రైళ్లు అవసరమా!

కరుడుకట్టిన కమ్యూనిస్టు పెరుమాళ్ళు ధ్యేయం కరుడుకట్టినట్లుంది. భూగర్భ రైళ్లు అవసరమా? భూమి మీద రైలు ప్రమాదాలు తక్కువగదా? అయస్కాంత రైళ్ళపై 500 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేయవలసిన అవసరముందా? మనిషికి అంత మనోవేగం అవసరమా? నౌషాద్ హార్మోనియం మూగ పోయిందా? హల్వాలో ఏముంది? గుమ్మడి కాయ హల్వా దివ్యంగా వుంటుంది. పెసర పప్పు రసమా? సాంబారా? పిల్లవాడి సాహసం హేట్సాఫ్.

వాస్తు రామచంద్ర, రాంజీనగర్, నెల్లూరు.

హర్షిస్తున్నాం

సాహితీవేత్త, ప్రచురణ కర్త కమ్యూనిస్ట్ యోధుడు మువ్వల పెరుమాళ్ళు గురించి పరిచయం చేయడం పట్ల హర్షం తెలియ జేస్తున్నాం. మోటూరు హనుమంత రావు గారి సంపాదకత్వంలో పత్రిక నడుస్తున్నప్పుడు పెరుమాళ్ళు గురించి రాసినట్లు జ్ఞాపకం. విశాఖలో మహా బౌద్ధ స్థావరం గురించి చాలా విషయాలు తెలియచేశారు. పురావస్తు శాఖ తెలియజేయవలసిన వాటిని గురించి మన పత్రిక రాసినందుకు అభినందనలు.

టి. శ్రీరామమూర్తి, గాజువాక, విశాఖ.

నిజంగానే పిట్టకొంచెం..కూత ఘనం

రంగుల్లో పిల్లవాడి సాహసం గురించి చదివి...ఫొటోలు చూసి కాసేపు మాకు నోట మాట రాలేదు. అసలు అలా అంతసేపు కాళ్లు చేతులు వంచేసి అన్ని కార్ల కింది నుంచి వెళ్లడం మాటలు కాదు. దానికి ఎంతో సాధన అవసరం. అంత చిన్న వయసులోనే అంత పెద్ద సాహసాన్ని చేసిన ఆ పిడుగును మనసులోనే అభినందించాం. అసలు అలాంటి పిల్లల గురించి చదివిన ప్పుడు వారి పెద్దలను ముందుగా మెచ్చుకోవాలి. వారిని అలా తీర్చిదిద్దినందుకు వారికి ప్రత్యేక అభినందనలను మీ పత్రిక ద్వారా తెలియచేస్తున్నాం. అతను టీవీలో పాపను చూసి ప్రేరణ పొందినట్టుగానే ...ఇతనిని చూసి కూడా ఎవరైనా ప్రేరణ పొందినా ఆశ్చర్యంలేదు. ఇలాంటి అంశాలను మరిన్ని ఇవ్వాలని మేం మనసారా కోరుకుంటున్నాం. దయచేసి ఇస్తారుకదూ.

షేక్ షమీమ్, ఇబ్రహీంపట్నం.

కదిలించింది

కమలమ్మగారికి క్షమా పణలు చదివి కదిలిపోయాం. రచయిత కథను నడిపిన తీరు ఎంతో ఉత్కంఠభరితంగా వుంది. ఒక చిన్న పిల్లవాడు తన టీచర్‌కు ఎప్పటికైనా క్షమాపణలు చెప్పాలని అను కోవడం... అది ఆవిడ చనిపోయే వరకు కుదరకపోవడం... ఆ తర్వాత అతను సమాధి దగ్గరకెళ్లి ఆమెకు తన అప్పటి పరిస్థితి గురించి చెప్పుకుని క్షమించమని వేడుకోవడం అంతా ...వోహ్! అద్భుతంగా సాగింది. ఇలాంటి వెరైటీ కథలు మరిన్ని రావాలి. అప్పుడే చదివే మాకూ వెరైటీగా వుంటుంది.

నాగేశ్వరరావు.ఎమ్, భద్రాచలం, ఖమ్మం.

భూగర్భ రైళ్లా!

ఈ వారం కవర్ అద్భుతంగా సాగింది. ఎన్నో రకాల రైళ్ల గురించి చాలా చక్కగా

తెలుసుకున్నాం. అందుకు డా॥ కాకర్లమూడి విజయ్‌గారికి అభినందనలు. పైగా ఆ రైళ్లను ఎప్పుడు ఎవరు ముందుగా రూపొం దించారు? ఎవరు ప్రవేశపెట్టారు? వంటి విషయాలను చక్కగా తెలుసుకున్నాం. బాల నేస్తాలు పిల్లలకు చక్కటి విజ్ఞానాన్ని అందిస్తోంది. బాలల కథ అందం చాలా బావుంది. పిల్లలకు మెసేజ్ ఇచ్చేలా వుంది. పిట్టకొంచెం కూతఘనం కూడా బావుంది. అలాంటి పిల్లల గురించి వచ్చినప్పుడు స్కూలు టీచర్లు వాటిని పిల్లలకు చదివి వినిపిస్తే... వారు కూడా స్ఫూర్తి పొందే అవకాశం వుంది. ఇలాంటివి ఇస్తున్నందుకు చాలా సంతోషం. ఇకపోతే వంటకాల గురించి కూడా ఒక ముక్క చెప్తే బాగుంటుంది. ఇప్పటి వరకు ఒక నాన్‌వెజ్, వెజ్, టిఫిన్ ఇస్తున్నారు. అలా కాకుండా ఒక వారం అచ్చంగా నాన్ వెజ్ వంటకాలు... ఒకవారం అచ్చంగా వెజ్ వంటకాలు.. ఇస్తే బాగుం టుందేమో ఆలోచించండి.

అనసూయ, సుందరయ్యనగర్.



ఆహ్వానం

మీరు జోక్స్ బాగా వేస్తారా! వాటిని విన్న మీ స్నేహితులు, సహోద్యోగులు, ఇరుగుపొరుగు పడీపడీ నవ్వుతారా! మరైతే ఇంకా ఆలోచిస్తున్నారేంటండీ బాబూ. మా పాఠకులను కూడా మీ జోక్స్‌తో కడుపుబ్బా నవ్వించ చండి. గిలిగింతలు పెట్టండి. మీరు రుచికరమైన వంటలు, అల్పాహారాలు, పానీయాలు... చేస్తుంటారా. వెజ్, నాన్ వెజ్ కూరలు వెరైటీగా చేస్తుంటారా. వెంటనే ఓ కాగితం, పెన్నూ తీసుకోండి. మీరు మాకు పంపదలచుకున్న వంటకానికి కావాల్సిన పదార్థాలు, కొలతలు, వండే విధానం వివరంగా రాసి మాకు పంపండి. ప్రచురిస్తాం.

మా చిరునామా: ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్-20.

సమ్‌థింగ్ స్పెషల్

కొమ్మాలపాటి అల

కథా నిలయం
శ్రీకాకుళం

2007వ సంవత్సరానికి గాను సాహస బాలల అవార్డుకు 22 మంది పిడుగులు ఎంపికయ్యారు. వీరిలో 18 మంది బాలురు. నలుగురు బాలికలు. ఈ జనవరి 26వ తేదీన వారు ప్రధానమంత్రి మన్‌మోహన్‌సింగ్ చేతుల మీదగా ఆ అవార్డును అందుకోబోతున్నారు. చిన్న పిల్లలైతేనేమి ఇతరుల ప్రాణాలను కాపాడడానికి వారు చూపెట్టిన ధైర్యసాహసాలు చదివితే వళ్లు జలదరిస్తుంది. 'నిజమా! ఈ పిల్లలే అన్ని సాహసాలు చేశారా?' అనిపిస్తుంది.

బాలలు... సాహస బాలలు

ప్రతిష్టాత్మక భారత్ అవార్డు ఈసారి హర్యానాకు చెందిన బబిత, అమర్‌జీత్‌కు దక్కింది. వీరు చేసిన సాహసం చాలా పెద్దదే. వీరి స్కూలు బస్సు ఓసారి ప్రమాదవశాత్తూ యమునా నదిలో పడింది. అప్పుడు వారిద్దరూ బస్సులో వున్న పిల్లలను కాపాడారు. అందుకుగాను వారిరువురు ఈ అవార్డుకు ఎంపికైనారు.

చండీఘర్‌కు చెందిన మాస్టర్ యుక్తార్థ్ శ్రీవాత్సవకు ఆరేళ్లు. తనకో చెల్లెలుంది. ఓసారి ఆమె వీధి కుక్కల బారిన పడింది. వాటి నుంచి చెల్లాయిని కాపాడినందుకుగాను యుక్తార్థ్‌కు సంజయ్ చోప్రా అవార్డు వరించింది.

మిజోరామ్‌కు చెందిన ఓ పద్నాలుగేళ్ల పాపకు గీతా చోప్రా అవార్డు దక్కింది. ఆ చిన్నారి దుండగుల చేతిలో ప్రాణాలు కోల్పోయింది. ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన పన్నెండేళ్ల రాయపల్లి వంశీ, మణిపూర్‌కి చెందిన బోనీ సింగ్, హర్యానాకు చెందిన అమోల్ అఖి... బాపు గయ అవార్డుకు ఎంపికైనారు. నాగవల్లి నదిలో కొట్టుకుపోతున్న ఐదుగురు బాలికలను రక్షించినందుకుగాను వంశీకి ఈ అవార్డు దక్కింది. సింగ్ కూడా ఇద్దరు బాలురు మునిగిపోకుండా కాపాడాడు. అఖి దొంగలతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయాడు.

కాంగ్రెస్ కన్వర్ రాజస్థాన్‌కు చెందిన బాలిక. ఈమెదో సాహసగాథ. స్కూలుకెళ్లాలని, చదువుకోవాలని ఆమెకు ఎంతో ఆశ. కానీ తల్లిదండ్రులు అందుకు అంగీకరించలేదు. పైగా కుటుంబసభ్యులంతా ఆమెకు ఎప్పుడూ "నీకు నీ అత్తమామలు, భర్త, వారి కుటుంబమే సర్వస్వం. చదువుకాదు" అని చెప్తుండేవారు. కానీ ఎలాగోలా తల్లిదండ్రులను ఒప్పించి యునిసెఫ్ నడుపుతున్న పాఠశాల్లలో చేరింది. స్కూలుకెళ్లడం కోసం తెల్లవారుజామునే లేచి ఇంటి పనులన్నీ చేసేది. ఓసారి స్కూలు వారు పిల్లలను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి చూపిస్తారు. అత్యవసరమైతే 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని ఆమెకు అప్పుడే తెలిసింది. ఆ తర్వాత తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి నిశ్చయిస్తారు. అప్పుడు కన్వర్ తెలివిగా 100 కు ఫోన్ చేసి తనకు పెళ్లి ఇష్టం లేదని చెప్తుంది. బాల్యవివాహానికి వ్యతిరేకంగా పోరాడినందుకు గాను కన్వర్‌ను సాహసబాలల అవార్డు వరించింది. స్కూల్లో చేరేవరకు తల దువ్వుకొని ఎరగని కన్వర్ ఇప్పుడు సాహసబాలల అవార్డు అందుకోబోతున్న 22 మందిలో స్థానం సంపాదించుకుంది.

సాహసబాలల అవార్డు అందుకోబోతున్న ఇతర చిన్నారులు... రవీంద్ర హల్దార్, రవి కుమార్ ఝరియ, అవదేశ్ కుమార్ ఝరియ, మానస్ నిశాద్ (వీరంతా చండీఘర్ వాసులు), విష్ణు సి.ఎస్ బిజిన్ బాబు (కేరళ), పింజారి చినిగి సాబ్ (ఆంధ్ర ప్రదేశ్), మెహెర్ లెఘా (ఢిల్లీ), అంకిత్ రాయ్, అభిషేక్, లేట్ సూరజ్ (హర్యానా), సుభాష్ కుమార్(ఉత్తర ప్రదేశ్), సునీల్ కుమార్ పి.ఎన్ (కర్నాటక).

అసలీ అవార్డులను ఎప్పటి నుంచి ఇస్తున్నారు?

సాహస బాలల అవార్డులను 1957వ సంవత్సరం నుంచి ఇవ్వసాగారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ చిల్డ్రన్ (బాలల సంక్షేమ మండలి-ఐసిసిడబ్ల్యు) ఈ అవార్డులను ఇస్తుంది. మొట్ట మొదటిసారి 1957లో తాము ప్రదర్శించిన సాహసం, చూపిన తెగువకు గాను ఇద్దరు పిడుగులకు ఈ అవార్డు దక్కింది. అప్పటి నుంచి ఐసిసిడబ్ల్యు... ప్రతి సంవత్సరం తమ ప్రాణాలకు వెరవకుండా ఎంత మాత్రం స్వార్థం లేకుండా ఇతరులను కాపాడిన 16 సంవత్సరాల లోపు చిన్నారులకు... సాహసబాలల అవార్డులు అందిస్తోంది. బాలల దినోత్సవం నాడు (నవంబర్ 14న) ఈ అవార్డులను ప్రకటిస్తుంది.

సాహసబాలలు ఢిల్లీలో జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. ఆరోజు ప్రధానమంత్రి చేతులమీదగా అవార్డులు అందుకుంటారు. ఆయన ఇచ్చే ఆతిధ్యాన్ని కూడా అందుకుంటారు. అంతేకాకుండా వారిని ఏనుగులమీద కూర్చోబెట్టి ఊరేగిస్తారు. వీరికి బంగారు పతకం, సర్టిఫికెట్, నగదు బహూకరిస్తారు.

ఐసిసిడబ్ల్యు ప్రతిష్టాత్మక భారత్ అవార్డును 1987నుంచి ఇవ్వసాగింది. అత్యుత్తమ సాహసాలను ప్రదర్శించిన చిన్నారులకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. సంజయ్ చోప్రా, గీతా చోప్రా అవార్డులను 1978 నుంచి ఇవ్వసాగింది. 1988 నుంచి బాపు గయధాని అవార్డును ఇవ్వసాగింది.

అవార్డు గ్రహీతలకు వారి స్కూలు విద్య పూర్తయ్యేవరకు ఐసిసిడబ్ల్యు ఆర్థిక సాయం అందిస్తుంది. మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీలలో వీరికి రిజర్వేషన్ వుంటుంది.

ఎలా దరఖాస్తు చేసుకోవచ్చు?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పలు విభాగాలు, పంచాయతీలు, జిల్లా పరిషత్‌లు, స్కూలు అధికారులు, కేంద్ర, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల బాలల సంక్షేమ మండళ్లకు చెందిన కౌన్సిళ్ల ద్వారా సాహస బాలల అవార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎవరు ఎలా ఎంపిక చేస్తారు?

బాలల సంక్షేమ మండలి (ఐసిసిడబ్ల్యు) సీనియర్ సభ్యులు, పలు మంత్రిత్వ శాఖలకు చెందిన కార్యదర్శులు, ఎన్‌జిఓలు సాహస బాలలను ఎంపిక చేస్తారు.



బ్యాక్టీరియాతో భయమేల

కాకర్లమూడి విజయ్

మన దేహంలోని అతి పెద్ద అవయమైన చర్మంపై దాదాపు 250 రకాల బ్యాక్టీరియా నివసిస్తుంటాయి. వాటిలో కొన్ని శాశ్వతంగా రికానా వేసుకుని ఉంటే, మరి కొన్ని అప్పుడప్పుడూ వచ్చిపోతుంటాయి. కేవలం ముంజేయి మీద లెక్కబెడితేనే 182 జాతుల బ్యాక్టీరియా ఉన్నట్టు తెలిసింది. ఈ జాతులలో కొన్ని మనకు రక్షణనిస్తాయి. అంటే బ్యాక్టీరియాలో మనకి ఉపయోగపడేవీ ఉన్నాయన్నమాట. తరచూ మనం చర్మాన్ని శుభ్రపరచడం జరిగితే, మంచి చేసే బ్యాక్టీరియాకీ చేటు జరుగుతుంది.

ఒక గ్రాము మట్టిలో దాదాపు 1,00,00,00,000 బ్యాక్టీరియా ఉంటాయి. ఇవన్నీ సుమారు 10,00 జాతుల ప్రతినిధులు. ఆ మాటకొస్తే మొత్తం భూమ్మీద $(10)^{10}$ కంటే తక్కువ మనుషులుంటే $(10)^{30}$ బ్యాక్టీరియాలు ఉన్నాయి. బ్యాక్టీరియా ఈ గ్రహంపై నివాసం ఏర్పరుచుకున్న తొలి జీవుల్లో ఉన్నాయి. అది మంచులోనూ, ఎడారుల్లోనూ, చివరికి వేడి నీటి బుగ్గల్లోనూ జీవించగలవు.

బ్యాక్టీరియా అనగానే మనకి వ్యాధులు, ఇబ్బందులు గుర్తొస్తాయి. వాస్తవానికి కొన్ని రకాల బ్యాక్టీరియా చాలా తీవ్రమైన, ప్రమాదకరమైన వ్యాధులను కలిగిస్తాయి కూడా. కానీ అటువంటివి చాలా కొన్ని మాత్రమే. మరో విశేషమేమిటంటే బ్యాక్టీరియా కలిగించే వ్యాధులను ఎదుర్కొనేదీ బ్యాక్టీరియానే. వాక్సిన్లు, యాంటీభయాటిక్‌లు అటువంటివే. బ్యాక్టీరియాని నిర్వీర్యం చేసి శరీరంలోకి ఎక్కిస్తే, శరీరం ఆ బ్యాక్టీరియాకి వ్యతిరేకంగా పని చేసే యాంటీ బాడీలను (ప్రతి రక్షకాలను) ఉత్పత్తి చేసి, భవిష్యత్తులో అసలు బ్యాక్టీరియా గనక వస్తే, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. ట్యూబర్క్యులోసిస్ (టీబీ), డిఫ్తీరియా, టెటనస్ వంటి బ్యాక్టీరియా వ్యాధులకు అటువంటి వ్యాక్సిన్లే ఈనాడు వాడబోతున్నారు.

యాంటీబయాటిక్ అనగానే మనకు పెనిసిలిన్ గుర్తొస్తుంది. పెనిసిల్లిన్ బ్యాక్టీరియా సంబంధ యాంటీబయాటిక్ కాదు. అది ఫంగస్ (బూజు) సంబంధమైంది. కానీ నేలలో నివసించే స్ట్రెప్టోమైసిన్ జాతి బ్యాక్టీరియా బాసిట్రెసిన్, పాలీమిక్సిన్, ఎరిత్రోమైసిన్ వంటి యాంటీబయాటిక్‌లను చేసేందుకు ఉపయోగపడుతుంది.

బ్యాక్టీరియాని మనం ఏవగించుకుంటూనే వాటిని మన స్వార్థం కోసం మలచుకొన్నాం. కిణ్వన ప్రక్రియ (ఫెర్మెంటేషన్, లేదా పులియబెట్టడం) ద్వారా పెరుగు, మజ్జిగ వంటివి తయారు చేస్తున్నాం. ఇడ్లీలు, దోసెల వంటి వాటికి వాడే పిండిని కూడా ఆ ప్రక్రియ ద్వారానే చేస్తున్నాం. పరిశ్రమల్లో వాడే బ్యుటైల్ ఆల్కహాల్, ఎసిటోన్ వంటి రసాయనాలను క్లాస్ట్రీడియమ్ బ్యాక్టీరియాతో చేస్తారు. రక్తంలోని ప్లాస్మాకి బదులుగా ఇవ్వబడే డెక్స్ట్రాన్ అనే పదార్థాన్ని సుక్రోజ్‌పై ల్యూకోనాస్టాక్ అనే బ్యాక్టీరియాని ప్రయోగించి తయారు చేస్తారు.

మన చర్మాన్ని 'అందంగా' ఉంచుకోవడానికి మనం చేయని ప్రయత్నం అంటూ ఉండదు. అలాగే చర్మాన్ని శుభ్రంగా ఉంచడానికీ మన ప్రయత్నాలేమీ తక్కువ కాదు. బాగా సబ్బును అరగతీసి, నురగ వచ్చేలా చేసి... ఎన్నో తంటాలు పడుతూనే ఉంటాం. కానీ అలా అతి శుభ్రత కోసం ఎప్పుడుబడితే అప్పుడు చర్మాన్ని ఉతికేయడం వల్ల చర్మంపై బ్యాక్టీరియా పోతుంతదంటున్నారు శాస్త్రవేత్తలు. 'బ్యాక్టీరియా పోవడానికేగా ఈ కడగడం?' అంటున్నారా! అయితే ఒక క్షణం ఆగండి...

మన దేహంలోని అతి పెద్ద అవయమైన చర్మంపై దాదాపు 250 రకాల బ్యాక్టీరియా నివసిస్తుంటాయి. వాటిలో కొన్ని శాశ్వతంగా రికానా వేసుకుని ఉంటే, మరి కొన్ని అప్పుడప్పుడూ వచ్చిపోతుంటాయి. కేవలం ముంజేయి మీద లెక్కబెడితేనే 182 జాతుల బ్యాక్టీరియా ఉన్నట్టు తెలిసింది. ఈ జాతులలో కొన్ని మనకు రక్షణనిస్తాయి. అంటే బ్యాక్టీరియాలో మనకి ఉపయోగపడేవీ ఉన్నాయన్నమాట. తరచూ మనం చర్మాన్ని శుభ్రపరచడం జరిగితే, మంచి చేసే బ్యాక్టీరియాకీ చేటు జరుగుతుంది.

చర్మంపై దాదాపు శాశ్వతంగా ఉండే బ్యాక్టీరియా స్థూలంగా నాలుగు జాతులకు చెందినవి. అవి : స్టాఫిలోకాకస్, స్ట్రెప్టోకాకస్, ప్రొపయోని బ్యాక్టీరియా, కొరిని బ్యాక్టీరియా. ఇవి నాలుగూ కలిసి, సగం కంటే ఎక్కువ జనాభాగా ఉంటాయి.

నాలుకపై బ్యాక్టీరియా

మన నోటిలో జీవించే బ్యాక్టీరియా అంత మంచివి కావు. అవి ఉత్పత్తి చేసే ఆమ్లాలు మన దంతాలమీది ఎనామిల్‌ను కరిగిస్తాయి. కానీ





మన నోటిలోనే ఉండే మరోరకం బ్యాక్టీరియా నైట్రైట్‌లను ఉత్పత్తి చేసి, ఆమ్లాలను తయారు చేసే బ్యాక్టీరియాను నిర్మూలిస్తాయి. చైనా లోని యునన్ నార్మల్ యూనివర్సిటీ వారు నిర్వహించిన శాస్త్రీయ అధ్యయనంలో నైట్రేట్‌ని ఉత్పత్తి చేసే బ్యాక్టీరియా వల్ల దంత క్షయమే కాక జీర్ణాశయ క్యాన్సర్ కూడా నివారించబడే అవకాశాలున్నాయని తెలిసింది. ఇలా నాలుకపై ఉండే బ్యాక్టీరియాపై పరిశోధన లండన్‌లో కూడా జరుగుతోంది.

అక్కడ, గాయం కలిగినప్పుడు నాలుకతో ఆ గాయాన్ని నాకితే, ఉమ్మి (లాలాజలం)లోని బ్యాక్టీరియా హానికర బ్యాక్టీరియాని నిర్మూలించే అంశాన్ని పరిశోధిస్తున్నారు. ఆ విధంగా నాకడం వల్ల లాలాజలంలోని బ్యాక్టీరియా ఉత్పత్తి చేసిన నైట్రైట్ చర్మంపై నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతుందని గమనించారు.

మన శరీరంలో చర్మంపై, జీర్ణవ్యవస్థలోనూ వందలాది రకాల బ్యాక్టీరియా వేలాదిగా ఉన్నాయి. మన నోటిలోనే 40000 బ్యాక్టీరియా ఉన్నట్లు అంచనా. ప్రేగులలో 300 రకాలకు పైగా ఉన్నాయి. వాటి సంఖ్య పది బిలయన్ల పైమాటే. వాటిలో 85 శాతం ఉపయోగకరమైనవి అయితే 15 శాతం హానికరమైనవి. ఈ నిష్పత్తిలో ఉంటేనే మన వ్యవస్థ సవ్యంగా ఉంటుంది. కాని మన భోజన



అలవాట్లు, ఇతర అలవాట్ల మూలంగా ఈ నిష్పత్తి మారితే, నిశ్శబ్దంగా వ్యాధులు బలపడతాయి.

ఒక చెట్టు మన మీద పడితే మనం చనిపోవచ్చు. అలాగని చెట్లని హానికరమైనవిగా పరిగణిచము. అదే విధంగా బ్యాక్టీరియా కూడా కొన్ని ప్రత్యేక సందర్భాలలో, పరిస్థితులలో తప్ప హాని కలిగించవు. ఉదాహరణకి సూడోమోనాష్ ఎరుజినోసా అనే నేలలోని బ్యాక్టీరియా సాధారణంగా ఎటువంటి ప్రమాదమూ కలిగించదు. కానీ సిస్టిక్ ఫైబ్రోసిస్ వ్యాధిగ్రస్థులలో అది ఊపిరితిత్తులలో నివాసమేర్పరుకుని విపరీతంగా వృద్ధి చెందుతుంది. అప్పుడు రోగికి ప్రాణాంతకమే అవుతుంది.

బ్యాక్టీరియా లేకపోతే మనం బతకలేము. ఆహారాన్ని జీర్ణం చేయడానికీ, విటమిన్లను ఉత్పత్తి చేయడానికీ, వ్యాధికారకాలకు వీలుకాకుండా స్థలాన్ని ఆక్రమించడానికీ... ఎన్నో రకాలుగా అవి మన మనుగడకు ఉపయోగపడుతున్నాయి. మన శరీర వ్యవస్థలో బ్యాక్టీరియా కనుక లేకపోతే, ఆ స్థలంలోకి అవకాశవాద బ్యాక్టీరియా వచ్చి చేరతాయి. అవే హాని కలిగిస్తాయి. ఉదాహరణకు, ఒక బ్యాక్టీరియా వ్యాధి నివారించడానికి బ్యాక్టీరియా వచ్చి చేరుతుంది.

మన కంటికి కనిపించకుండానే మనం గాలి పీల్చినప్పుడూ, ఏదైనా తిన్నప్పుడూ వేలాది బ్యాక్టీరియాలు మనలోకి ప్రవేశిస్తూనే ఉంటాయి. అయినా మనం వాటి గురించి పట్టించుకోము. పట్టించుకుని ఆందోళన చెందవలసిన అవసరమూ లేదనుకోండి. అవే మన వ్యవస్థను పట్టించుకుంటాయి. కానీ అతి 'పరిశుభ్రత'తో మనకై మనమే ఇబ్బంది కలిగించు కుంటున్నామేమో ఆలోచించుకోవాలి.

❋



తెర

మనం మాట్లాడే విషయాల్లో పురాణాలకు చరిత్రకు సంబంధించిన చాలా విషయాలు దొర్లుతుంటాయి. నల భీమపాకం, భీష్మ ప్రతిజ్ఞ, విశ్వరూపం, వేదవాక్కు ఇలా అంటుంటారు. అలాగే కళింగ యుద్ధం, పల్నాటి పౌరుషం వంటి మాటలూ వస్తుంటాయి. ఇవి గతానుగతికంగా ఉపయోగించడం తప్ప అందరికీ అన్ని వేళలా వీటి అర్థం తెలుసునని చెప్పలేము. స్థూలంగా తెలిసిన వారికి కూడా లోతుపాతులు తెలియకపోవచ్చు. అలాంటి వాటన్నిటినీ ఒక్కచోట చేర్చి మరపురానివిగా నిల్చిపోయిన నామధేయాల ఫ్లాష్‌బ్యాక్ చెప్పే పుస్తకం 'పురాతన నామకోశం'. భాషావేత్త కీశే.బూదరాజు రాధాకృష్ణ రచించిన ఈ పుస్తకం పాతకాలపు పదజాలానికి సంబంధించిన నిఘంటువు.



పురాతన నామాల ఫ్లాష్‌బ్యాక్

పురాణాలూ విశ్వాసాలూ ఎలా ఉన్నా సమాజంలో వేళ్లూనుకున్న ఆ పదజాలాన్ని వాటితో ముడిపడిన కథలను తెలుసుకుంటే గాని విషయం తలకెక్కడం కష్టం. లేకపోతే తప్పుగా ప్రయోగించడమూ జరగొచ్చు. అలాంటి పొరబాట్లకు విరుగుడు ప్రామాణిక సమాచారం తెలుసుకోవడమే. ఇదివరలో పురాణనామ చంద్రిక, పూర్వ గాథాలహరి వంటి పుస్తకాలు చాలా ప్రసిద్ధికెక్కాయి. అయితే అవి గ్రాంథిక భాషలో నడుస్తాయి. సామాన్య ప్రజలకన్నా పండితులను దృష్టిలో పెట్టుకుని వాటిని రూపొందించారు. అందుకు భిన్నంగా బూదరాజు వ్యవహార భాషలో అందించిన పురాతన నామకోశం నేటి తరం జిజ్ఞాసులకు బాగా ఉపయోగపడుతుంది.

ఇందులో రచయిత అకారాది క్రమంలో 7500 పేర్లనూ, పర్యాయపదాలు, భిన్నార్థ ప్రయోగాల రూపంలో మరో మూడు వేల పేర్లనూ పరిచయం చేశారు. ఆ పేరు ఏ పురాణంలో ఏఏ సందర్భాలలో వస్తుందో విశదపర్చారు. అలాగే వాటితో ముడిపడిన నమ్మకాలనూ చెప్పారు. ఇది హేతువాద కోణం నుంచి నిలవకపోయినా విషయం వివరణ రీత్యా అవసరమే అవుతుంది. మామూలుగా అంత వాడుకలో లేని మాటలు కూడా తెలియజేశారు. ఒకే విధంగా ధ్వనించే మాటల మధ్య గజిబిజి లేకుండా పోవడానికి కూడా ఈ పుస్తకం సహకరిస్తుంది. ఉదాహరణకు అంగదుడు, అంగజుడు, అంగరాజు, అంగన, అంగారకుడు, అంగారం ఈ మాటలన్నీ వినిపించేవే. కాని పురాణాల ప్రకారం ఇవన్నీ వేర్వేరు పేర్లు. అలాగే అగ్నితో దాదాపు ఇరవై విభిన్న నామాలు ఉన్నాయి. అద్వైతం, అథర్వవేదం వంటి ప్రస్తావనాలు ఉన్నాయి. అమావాస్య అన్న పేరుకు అంతా చీకటి ఉండే ఆ రోజుకు మధ్య సంబంధం తెలుస్తుంది. అర్ధనారీశ్వరుడు ఎందుకయ్యాడో ఉంది. అష్ట దిక్పాలకులు, అష్ట దిగ్గజాలు, అష్టధర్మ మార్గాలు, అష్టవివాహాలు వగైరా జాబితాలున్నాయి. ఆశ్రమం అన్నదానిలో అందుకు సంబంధించిన ధర్మాలు చెప్పడంతోపాటు ఆషాఢభూతి వంటి పంచతంత్ర కథల ఆసుపాసులూ ఉన్నాయి.

ఇతర అన్న పేరుతో ఒక రుషి పత్ని ఉంటుంది. తన భర్త ఇతరుల మీద అధిక ప్రేమ చూపించడం సహించలేక భూదేవిని ప్రార్థించి అనుకున్నది సాధిస్తుంది. ఇలాంటి వింత విషయాలు కూడా ఉన్నాయి. ఇక రామాయణ భారతాలను ఇతిహాసాలని ఎందుకంటారో వివరణ ఉంది, ఇంద్రుడి పేరుతో అనేక ప్రస్తావనలు చూస్తాం. ఉత్తర కుమార ప్రజ్ఞలంటే ఏమిటో, ఉపనిషత్తులని వేటినంటారో వివరణ ఉంది. ఊర్మిళ, ఊర్వశి, ఏకలవ్యుడు వంటి ప్రసిద్ధ నామాలతోపాటు ఏకాదశి నమ్మకాలూ చూస్తాం. కచుడు, కంసుడు, కర్ణుడు, కీచకుడు, కుచేలుడు, కుంతి, కుశలవులు.... ఇలా మనకు సుపరిచితమైన పేర్లతో ముడిపడిన పురాణ విశేషాలను సూక్ష్మంలో మోక్షంలా ఒకచోట చూడగలుగుతాము. నిజానికి మనకు తెలిసిన పేర్లకు కొన్ని వందల రెట్లు తెలియని పేర్లు కథలు పరిచయమవుతాయి. ఉదాహరణకు కర్కోటకం అన్న పేరు తెలిసిన పేరు పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకుంటాం. కుమారస్వామికి, కాల భైరవుడికి శివుడికి సంబంధం ఏమిటో చూస్తాం. కాశీ, కంచి వంటి పుణ్యక్షేత్రాల పూర్వగాథలు దర్శిస్తాం. కిన్నెరలు, కింపురుషులు, అప్సరసలు, గంధర్వులు తదితర

జాతుల గాథలు చదువుతాం. కృష్ణుడు అన్న పేరుతో ముడిపడిన అనేకానేక గాథలు చూస్తాం. ఈ విధంగా పలు చోట్ల అన్వేషించవలసిన సమాచారమంతా ఒకేచోట పొందగలగడం ఈ నామకోశంలో ప్రయోజనం.

పురాణాలతో పాటు చరిత్ర సంబంధమైన అంశాలను, లేదా కవులు రచయితలను కూడా తెలుసుకోవడానికి ఈ నామకోశం సహాయపడుతుంది. ఉదాహరణకు బృహత్కథ రచించిన గుణాఢ్యుడి వివరాలుంటాయి. గోదావరి నది, గంధమాదన పర్వతం, గయ వంటి క్షేత్రం అన్నిటి విశేషాలూ చూస్తాం. హరి దైవత్వం నుంచి హరిశ్చంద్ర గాథ వరకూ రచయిత చక్కగా ఇచ్చారు.

అందుకే ఈ పుస్తకం పురాణాల అవగాహనకే గాక ప్రాచీన సంస్కృతికి సంబంధించిన వివిధ పార్శ్వాలను సందర్శించడానికి కూడా బాగా ఉపయోగకరమైంది. హేతువాద విజ్ఞాన కోణం నుంచి కాక సాధారణ విషయ సేకరణకు విలువైన ఉపకరణం. రచయిత తను వేసుకున్న ప్రణాళిక కారణంగా ఆ పేర్ల దగ్గరే వాటి తాలూకు ప్రయోగాలు ఇవ్వకుండా వదలివేశారు. ఉదాహరణకు సైంధవుడు అన్న దగ్గరే సరిగ్గా సమయానికి అడ్డుపడిన వారు అన్న అర్థం కూడా ఇచ్చివుంటే మరింత ఉపయోగంగా వుండేది. నలభీమ పాకం, భీష్మప్రతిజ్ఞ, శకుని మామ రాజకీయాలు, కీచక పర్వం వంటి మాటలను ఇప్పుడు మనం ఎందుకు ఉపయోగించేది చెప్పివుండొచ్చు. అదో కొరత అయినప్పటికి ఇంత విస్తారమైన సమాచారం ఒకేచోట చూడటం గొప్ప అనుభవమే. అందుకు నివాళులర్పించక తప్పదు.

పురాతన నామకోశం

డా॥ బూదరాజు రాధాకృష్ణ వెల: 175/-, పేజీలు: 479, ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజ్ఞాన్ భవన్, అబిడ్స్, హైదరాబాద్.













సీరియల్


షెర్మాన్

మూలం : బరీ మై హార్ట్ ఎట్ ఊండెడ్ నీ (డీ బ్రౌన్)

తెలుగు సేత: ముక్తవరం పార్థసారథి

జరిగిన కథ:

తగలబడిన అరణ్యాలతో ఏర్పడిన శిలలే లావా బెడ్స్ అక్కడి గుహలు కొన్ని వందల అడుగుల లోతున్నాయి. కెప్టెన్ జాక్ తన కోసం ఎంచుకున్న గుహ ఒక సొరంగం లాగుంది. లోపల, ఇరుపక్కలా చిన్న చిన్న గుహలలో లావాతో ఏర్పడిన రహస్య లోకం లాగుంది. అవసరమైతే తాము సైనికులనెదిరించగలమని జాన్‌కు తెలుసు. కాని యుద్ధమెందుకు? పోరాటమన్న తర్వాత ఇరువైపులా ఎంతో కొంత నష్టముండక పోదు! అంతకన్నా, వాళ్లతో ఘర్షణ నివారించి ప్రశాంతంగా బతకటమే తన జాతికి అభిలషణీయం. కనీసం ఈ రాళ్ళు రప్పల్లో తమను వాళ్ళు వదిలేసినా ఇక్కడితో ఈ సమస్య ముగిసినట్టే.

అమెరికన్ డేగ

(36వ భాగం)

మరో రెండు రోజులకు హుకర్ జిం స్వయంగా వచ్చి ఆనాటి సంఘటనల గురించి జాన్‌కు వివరించాడు.

తనూ, కర్లీ హెడెడ్ డాక్టర్, బాస్టన్ చార్లీ ఇతర మాడాక్స్‌తో కలిపి క్యాంపులో ఉన్నప్పుడు అకస్మాత్తుగా సైనికులు ప్రత్యక్షమై కాల్పులు ప్రారంభించారు. ఆ మారణకాండలో తల్లి ఒడిలో వున్న ఒక చంటి పిల్లా, మరొక వృద్ధురాలు కూడా అక్కడికక్కడే మరణించారు. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆ తర్వాత, తామంతా, లావా బెడ్స్‌కు తిరిగి వెడుతూ, సైనికుల మీద ప్రతీకారం తీర్చుకోవాలని, దారిలో, పన్నెండు మంది రాంచర్లను చంపారు.

హుకర్ చెప్పింది నమ్మశక్యంగాలేదు. కాని, అందరూ అది నిజమేనన్నారు. హత్యకు గురైన రాంచర్లలో కొందరి పేర్లు విన్నప్పుడు జాక్ బాధపడ్డాడు. "వాళ్ళు మంచి వాళ్ళు. నమ్మదగిన మిత్రులు. ఎందుకు చంపావు? వాళ్లంటే నాకు చాలా ఇష్టం. దీనికి నువ్వే బాధ్యత వహించక తప్పదు" అంటూ హెచ్చరించాడు.

ఇప్పటికే, సైనికులు తమ కోసం వెదుకుతుంటారు. లావా బెడ్స్‌లో అంగుళమ్మంగుళమూ గాలిస్తారు. తాను మాడాక్స్ నాయకుడు గనక హత్యలకు బాధ్యత తనదేనంటారు.

"ఐస్ మూన్" (రుతువు) దాకా సైనికులు అటువైపు రాలేదు. జనవరి 13, 1873 నాడు, డ్యూటీలో ఉన్న సెంట్రీకి (లావా బెడ్స్‌కు రక్షణ ఏర్పరుచుకున్నారు ఇండియన్లు) ఒకరిద్దరు సైనికులు కనిపించారు. గస్తీ తిరుగుతున్న మాడాక్స్ తుపాకులు పేల్చి వాళ్లను భయపెట్టి పారదోలారు.

మరో మూడు రోజుల తర్వాత, 225 మంది సైనికులు, 104 మంది అరెగాన్, కాలిఫోర్నియా వలంటీర్లతో దిగ్బంధం చేశారు. అది శీతాకాలపు మధ్యాహ్నం. పొదల వెనకదాగి, జాక్ అనుచరుల సాయంతో ప్రతిఘటించాడు మాడాక్స్. యుద్ధం చెయ్యకుండా లొంగిపోతారని భావించారు సైనికులు. జాన్ కూడా ఓటమి నంగీకరించటమే మేలనుకున్నాడు. లేదా, సైనికులను చంపినవాళ్లను ఒప్పగించినా వాళ్ళు మిగతావాళ్లను వదిలిపెట్టవచ్చు. కొద్ది మందిని తను రక్షించటానికి ప్రయత్నిస్తే మాడాక్స్ అందరూ మరణించవచ్చు.

పదిహేడు ఉదయం, లావా బెడ్స్, సైనికుల బ్యూగుల్స్ చప్పుడుతో మార్మోగాయి. మంచు తెరల వెనుక అశ్వికదళాల కదలిక కనిపించింది. మరి కొద్ది సేపటికే, చెవులు పగిలేలా హోవిట్జర్ శతఘ్నుల మోత వినిపించింది. అనివార్యంగా జరుగుతున్నదీ యుద్ధం. చెట్ల వెనక నక్కి, మాడాక్స్ ఎదురు దాడికి సిద్ధంగా వున్నారు. గుహలూ, కొండ చరియలలో ఆ ప్రాంతం ఇండియన్లకే అనుకూలంగా వుంది. తొలి దఫా కాల్పుల్లో తెల్లవాళ్లకే నష్టం జరిగింది.

మధ్యాహ్నం వరకు, యుద్ధం మైలు దూరం విస్తరించింది. దట్టమైన మంచుతో దగ్గరగా వున్న మనుషులు కూడా కనిపించలేదు. ఇదే మాడాక్స్‌కు అనుకూలించిన విషయం. తెల్లవాళ్ళు, వీళ్ల సంఖ్యను అసలు వున్న దానికన్న ఎక్కువగా అంచనా వేశారు. సైనికులు సమీపించినప్పుడు గురిచూసి కాల్చారు ఇండియన్లు. తొలిసారిగా, స్త్రీలు కూడా పోరాటంలో పాలుపంచుకున్నారు. సాయంత్రం జాక్, మరో యోధుడు ఎల్లెన్స్‌మాన్ నాయకత్వంలో మాడాక్స్, సైనికుల మీద పై చేయి సాధించారు.

మంచు తొలగుతున్నప్పుడు అశ్వికులు కాలికి బుద్ధి చెప్పారు. మరణించిన తమ సైనికుల మృతదేహాలను వెంట తీసుకుపోవటానికి కూడా ప్రయత్నించారు. కొందరు ఆయుధాలూ, బుల్లెట్స్‌తో ఉన్న బెల్టులు కూడా వదిలి వెళ్ళారు. తరవాత ఆ ప్రాంతమంతా గాలించిన ఇండియన్లకు 'రేషన్' వస్తువులు కూడా దొరికాయి.

చీకటి పడ్డాక చలి మంటలు వేసి సంబరాలు జరుపుకున్నారు మాడాక్స్. ఆనాటి యుద్ధంలో తమ వాళ్లెవరూ మరణించలేదు. పెద్దగా గాయాలు కూడా తగలలేదు. పెద్ద మొత్తంలో శత్రువుల ఆయుధాలు స్వాధీనం చేసుకోగలిగారు. మరుసటి రోజు, మళ్లీ సైనికుల కోసం ఎదురుచూశారు. రెండు మూడు గంటల తర్వాత 'తెల్లజెండా' పట్టుకుని కొందరు తెల్లవాళ్లు వచ్చారు. తమవాళ్ల మృత దేహాల కోసం అర్థించారు. దానికభ్యంతరమేముంటుంది. సాయంత్రం వరకు లావా బెడ్స్‌లో ఒక్క సైనికుడు కూడా మిగల్లేదు.

శత్రువులు నయవంచకులు. తమ మీద మెరుపు దాడి చేసే అవకాశం లేకపోలేదు. వాళ్ల జాడ కనిపెట్టడానికి కెప్టెన్ జాన్ కొందరు వేగుల వాళ్లను నియమించాడు. రోజులు గడిచాయి. సైనికుల జాడలేదు (ఆర్మీ కమాండర్ పైఅధికారులకు పంపిన నివేదికలో ఇలా ఉంది. లావా బెడ్స్‌లో ఇండియన్లను ఎదిరించటం చాలా కష్ట సాధ్యమైనది. కొండలు, గుట్టలు, గట్టులు, చరియలు ఎత్తైన బండరాళ్లు - వాళ్లను దుర్భేధ్యమైన కోటల్లాగ రక్షిస్తున్నాయి. కనీసం వెయ్యి మంది ప్రత్యేక శిక్షణ పొందిన సైనికులు కావాలి. శతఘ్నులను యదేచ్ఛగా ఉపయోగించటానికి మీరు అనుమతిస్తూ అదనంగా మరొక మూడు వందల మంది పదాతి దళసభ్యులను తక్షణం పంపండి).

ఫిబ్రవరి 8 నాడు కెప్టెన్ జాన్ కజిన్ సోదరి వైనెమో (ఈవిడ ఫ్రాంక్ రిడిక్ అనబడే తెల్లవాణ్ణి పెళ్ళి చేసుకుంది). తన భర్తా , మరో ముగ్గురు యూరోపియన్లతో కలిసి లావా బెడ్స్‌కు

వచ్చింది. వీళ్ళంతా మాడాక్స్‌కు మిత్రులే. ఇది వరలో ఇరేకాకు కూడా తరచుగా వచ్చేవారు. వైనెమో చురుకైన యువతి. పెళ్ళి తర్వాత తన పేరు టోబీ రిడికగా మార్చుకుంది. తెల్లవాళ్ల ఆచార వ్యవహారాలు కూడా అలవర్చుకుంది. అయినా జాన్‌కు ఆమె పట్ల అభిమానం తగ్గలేదు. అతిథులందరూ ఆ రాత్రికి అక్కడే గడుపుతారని చెప్పింది. సకల మర్యాదలూ చేస్తానన్నాడు జాక్.

విందు వినోదాల తర్వాత, వాషింగ్టన్‌లోని గ్రేట్‌ఫాదర్ శాంతి కోరుకుంటున్నాడనీ, చర్చల కోసం కమిషనర్లను పంపుతాడనీ చెప్పారు అతిథులు.

"మాడాక్స్‌తో యుద్ధం ఎవరికీ ఇష్టం లేదు. లావా బెడ్స్‌కు సమీపంలోనే ఫెయిర్ చైల్డ్ రాంచర్ వద్ద కమిషనర్లు నిరీక్షిస్తున్నారు".

పన్నెండు మందిని చంపిన హుకర్‌జిం సంగతేమిటన్నారు మాడాక్స్ "అదేమీ పెద్ద సమస్య కాదు. లొంగిపోతే సరి. ఆరేగాన్ చట్టాలు వర్తించకుండా వాళ్లను అరిజోనా రిజర్వేషన్‌కుగానీ, మరేదైనా ఇండియన్ టెరిటరీకి గాని తీసుకెళ్లిపోతాం".

"సరే కమిషన్లు స్వయంగా ఇక్కడికి వచ్చి ఆ వాగ్దానం చేస్తే మాకు సమ్మతమే. లేదా నేనైనా వచ్చి మాట్లాడతాను. చర్చల్లో ఉన్నప్పుడు శత్రువులు మా మీద దాడి చెయ్యకుండా వాళ్ళను రక్షించగలరేమో చూస్తాను" అన్నాడు జాన్.

మరుసటి రోజు అతిథులు శలవు తీసుకున్నారు. చర్చలు ఎప్పుడు, ఎక్కడ జరగాలో వైనెమో ద్వారా తెలుస్తుంది. అయితే, వుత్సాహంగా, హుకర్‌జిం అతని అనుచరులు రహస్యంగా ఫెయిర్ చైల్డ్ రాంచ్ చేరుకొని, యుద్ధ ఖైదీలుగా తాము లొంగిపోతున్నామని ప్రకటించారు.

కమిషన్ సభ్యులు : ఆల్ఫ్రెడ్ బి. మీచారి (కొన్నాళ్లు క్రితం దాకా ఇక్కడ ఆరేగాన్‌లో మాడాక్స్ ఏజెంట్‌గా వ్యవహరించాడు). ఎలీజార్ థామస్ (కాలిఫోర్నియా మత ప్రచారకుడు), ఎల్.ఎస్. డయార్ (క్లామత్ రిజర్వేషన్‌లో సబ్ ఏజెంట్). లావా బెడ్స్‌ను దిగ్బంధించిన జనరల్ ఆర్ఎస్ కాంబీ (పన్నెండేళ్లక్రితం మాన్యులిటో నోవాహోలతో న్యూమెక్సికోలో యుద్ధం చేసి తరువాత శాంతి ప్రదిపాదనలను చేసిన వ్యక్తి ఇతడే) కూడా అక్కడే వున్నాడు.

హుకర్‌జిం బృందాన్ని చూసి సంతోషించి, ఈ లొంగుబాటు గురించి, వాషింగ్టన్‌లో ఉన్న గ్రేట్ వారియర్ షెర్మాన్‌కు హడావిడిగా ఒక టెలిగ్రాం కూడా పంపాడు. "యుద్ధం ముగిసింది. యుద్ధ ఖైదీలనెక్కడికి తరలించాలి?" అని ఆ టెలిగ్రాం సందేశం.

అయితే, ఆ అతి సంతోషంలో, స్వయంగా వచ్చి లొంగిపోయిన హుకర్‌జిం బృందాన్ని అరెస్టు చెయ్యటం మరిచాడు కాంచీ. సైనిక నిబంధనలు, క్రమశిక్షణ తెలియని ఇండియన్లు, సమీపంలో ఉన్న మిలిటరీ క్యాంపులోకి ప్రవేశించి, సైనిక విన్యాసాలను ఆసక్తిగా గమనించారు (ఈ సైనికులే తమను రక్షిస్తారని వాగ్దానం చేశారు కమిషనర్లు). అక్కడ, వీళ్లను గుర్తు పట్టిన వ్యక్తి ఒకడు... ఆరెగాన్ గవర్నర్ చాలా కోపంగా ఉన్నాడనీ, పట్టుబడితే అందర్నీ వురితీస్తారనీ చెప్పాడు.

ఇంకేముంది! తక్షణమే హుకర్‌జిం,

అయితే, ఆ అతి సంతోషంలో, స్వయంగా వచ్చి లొంగిపోయిన హుకర్‌జిం బృందాన్ని అరెస్టు చెయ్యటం మరిచాడు కాంచీ. సైనిక నిబంధనలు, క్రమశిక్షణ తెలియని ఇండియన్లు, సమీపంలో ఉన్న మిలిటరీ క్యాంపులోకి ప్రవేశించి, సైనిక విన్యాసాలను ఆసక్తిగా గమనించారు (ఈ సైనికులే తమను రక్షిస్తారని వాగ్దానం చేశారు కమిషనర్లు). అక్కడ, వీళ్లను గుర్తు పట్టిన వ్యక్తి ఒకడు... ఆరెగాన్ గవర్నర్ చాలా కోపంగా ఉన్నాడనీ, పట్టుబడితే అందర్నీ వురితీస్తారనీ చెప్పాడు.

అతడి ఎనిమిది మంది అనుచరులూ గుర్రాలెక్కి లావా బెడ్స్‌కు చేరుకొని శాంతి చర్చలకోసం ఫెయిర్ చైల్డ్‌కు వెళ్లొద్దనీ, తమను బంధించి వురితియ్యటానికి పన్నిన పన్నాగమనీ కెప్టెన్ జాక్‌ని హెచ్చరించారు.

తరువాతి రోజులో వైనెమో, ఫ్రాంక్ రిడిక్ మంతనాలు కొనసాగించారు. కాని, హుకర్ భయం కూడా నిజమేనని తేలింది. ఆరెగాన్‌లో పెరిగిన, రాజకీయ ఒత్తిడితో కమిషన్లు తమ శాంతి ప్రతిపాదనలను వెనక్కి తీసుకున్నారు (అంటే హుకర్ జిం బృందాన్ని వదిలే ప్రసక్తి లేదు). కెప్టెన్ జాక్, ఇతర మాడాక్స్‌కు మాత్రం రక్షణ హామీలు వర్తిస్తాయి.

జాక్‌కు ఏం చెయ్యాలో పాలుపోలేదు. 'హుకర్‌జిం'ను బలిస్తే మాడాక్స్ నిర్భయంగా బతకొచ్చు. కానీ 'జిం' తనను శరణుజొచ్చాడు. తెగ నాయకుడిగా అతణ్ణి రక్షించటం తన బాధ్యత.

మార్చ్ అన్నాడు, తన సోదరి వెరీ సాయంతో, ఓ లేఖ రాసి ఫెయిర్ చైల్డ్ వద్ద వున్న కమిషనర్లకు పంపాడు.

"జరిగిందేదో జరిగింది. గతాన్ని మరచి ముందుకు కదులుదాం. హత్యలు చెయ్యటం తప్పని నేనూ అంగీకరిస్తాను. కాని, అంత మాత్రాన నా వాళ్లను మీకు ఎలా అప్పగించగలను? ఇండియన్లను చంపిన సైనికులను మీరు మాకు అప్పగిస్తారా?

నేను అలాంటి కోరిక కూడా కోరను. ఎట్టి పరిస్థితుల్లోనూ నా వాళ్లను నేను రక్షించక తప్పదు".

ఇలా మొండికేస్తే పరిస్థితి మరింత దిగజారుతుందనీ, ఎనిమిది మందిని రక్షించటానికి ప్రయత్నిస్తే మాడాక్స్ అందరూ శిక్షను అనుభవించవలసి ఉంటుందనీ కెప్టెన్ జాన్‌కు నచ్చ చెప్పటానికి ప్రయత్నించారు కాంచీ, ఇతర కమిషనర్లు. హంతకులు లొంగిపోక తప్పదు. "ఇలాంటి నేరస్తులుండాల్సింది సమాధుల్లో, రిజర్వేషన్లలో కాదు" అంటూ షెర్మాన్ తీర్మానించాడు. కాని ఇంకా ఓపికతో తామే సామరస్య ధోరణి అవలంభిస్తున్నామన్నారు.

మార్చి 21నాడు, కొండల్లో తిరుగుతున్న కెప్టెన్ జాక్, స్కార్‌ఫీల్డ్ చార్లీకు కాంచీ, మరి కొందరు అశ్వికులు కనిపించారు. అంటే వాళ్ళు నిర్భయంగా తమ ప్రాంతంలో తిరుగుతున్నారు. ఏం చెయ్యాలి? మరికాసేపటికి, ఒక ఆర్మీ సర్జన్ ఒంటరిగా వచ్చి జనరల్ కాంచీతో సమావేశం ఏర్పాటు చేస్తానని కెప్టెన్ జాక్‌తో చెప్పాడు. "లావా బెడ్స్ వదలండి. మీకు మంచి వసతి కల్పిస్తా" అన్నాడు కాంచీ. భోజనం, దుస్తులు, బహుమతులు కూడా వాగ్దానం చేశాడు. అడిగినవన్నీ ఇవ్వగలిగిన ధర్మాత్ముడు కొన్ని బహుమతులు వెంట తేవచ్చు గదా' అన్నాడు జాక్. నిజానికి ఏ కానుకలూ అక్కర్లేదు. తమ మానాన తమను బతకనిస్తే చాలు.

ఈ సమావేశంలో ఇద్దరిలో వెరూ హుకర్‌జిం ప్రస్తావన తేలేదు. కానీ వారి వైఖరిని మరికొంత కాలం పరిశీలించాలనుకున్నాడు జాక్.

ఆ తరువాత కొద్ది రోజులకే, మాడాక్స్‌కు సకల సౌకర్యాలూ కల్పిస్తానన్న కాంచీ అదనపు బలగాలను తెప్పించి లావా బెడ్స్‌ను చుట్టుముట్టాడు. ఫస్ట్ కవల్రీ, టెంట్‌ఫస్ట్ ఇన్‌ఫాంట్రీ, ఫోర్త్ ఆర్టిలరీ దళాలు ఏ క్షణంలోనైనా ఎటాక్ చెయ్యవచ్చు.

కమిషనర్లతో మాట్లాడాలని, ఏప్రిల్ రెండు నాడు కెప్టెన్ జాక్ ఒక సందేశం పంపాడు. ఇందుకోసమే నిరీక్షిస్తున్నట్టుగా, కాంచీ మీరాం, థామస్, డైయార్, వైనెమా, ఫ్రాంక్‌రిడిల్ వగైరాలందరూ లావా బెడ్స్‌కు సాయంత్రానికి చేరుకున్నారు. జాక్, హుకర్‌జిం, ఇతర మాడాక్ వాళ్ళను ఆహ్వానించారు. వెంట స్త్రీలు కూడా ఉన్నారు (శాంతి కోరు కుంటున్నామని చెప్పటానికిదో సంకేతం). మర్యాదల తర్వాత, అదనపు సైనికులెందుకు వచ్చారని కాస్త నిష్ఠూరంగా ప్రశ్నించాడు జాక్.

"అదంత ముఖ్యమైన విషయమేమీ కాదు. సైనికుల వల్ల మీ కొచ్చిన ప్రమాదమేముంది! వాళ్ళు కేవలం నా రక్షణ కోసం" అంటూ నమ్మబలికాడు కాంచీ. అతడు అబద్ధమాడుతున్నాడని జాక్‌కు తెలిసిపోయింది. అదనపు బలగాలు తక్షణం వైదొలగాలని డిమాండ్ చేశాడు. అంతేకాదు. "జిం హుకర్' వుదంతం కూడా ఇంతటితో ముగిసినట్టే. అతడు మీకు లొంగిపోయే ప్రసక్తి లేదు. మాడాక్స్ అందరూ ఒకటే" అన్నాడు. "హుకర్‌ను ఏం చెయ్యాలో సైన్యం నిర్ణయిస్తుంది. హంతకులకు క్షమాభిక్ష దొరకదు" అంటూ అధికారికంగా ప్రకటించాడు కాంచీ.

ఇంకా వుంది....

మనసా... తెలుసా?

హిప్నో కమలాకర్

ఫోన్ నెం: 9390044031

దారి తెలీడంలా



నేను జీవితంలో మంచి స్థాయిలో ఉండాలని కోరిక. దాంతో తల్లిదండ్రులను సుఖపెట్టాలని... వారి కలలను నిజం చేయాలని ఎంతో తపన. కానీ నాకు డిగ్రీ అయిపోయాక ఏం చేయాలో ఏ దారిలో వెళ్ళాలో తెలియక నిద్రపట్టక సతమతమవుతున్నాను. నిరంతరం ఇవే ఆలోచనలు వస్తున్నాయి. తల్లిదండ్రులను సుఖ పెట్టలేకపోతున్నానని బాధ. దాంతో చదువు మీద దృష్టి పెట్టలేకపోతున్నాను. ఈ సమస్యకు పరిష్కారం చూపగలరు.

శ్రావణ్, హైదరాబాద్.

తల్లిదండ్రులను సుఖపెట్టాలనే ఆలోచన చాలా మంచిది. వారి కలలు నిజం చేయాలనే తపన మరీ మంచిది. కానీ మీరు అనవసరపు ఆలోచనలతో మీ సమయాన్ని వృథా చేస్తున్నారు. నిన్నటి మీ ఆలోచనే మీకు వర్తమానంగా కనిపిస్తుంది. నేటి మీ దృక్పథమే రేపటి మీ జీవితం. జీవితం వృథా అని విచారించే కన్నా దాన్ని సరైన మార్గంలో పెట్టుకోవడమెలాగో ఆలోచిస్తే నయం. అసలు మీ జీవితకాలాన్ని పరిపాలించే సామ్రాజ్యాధినేత మీరే. మీ జీవితం మీది. దాన్ని అందంగా తీర్చి దిద్దుకునే ఛాయిస్ కూడా మీదే. మీ జీవిత పటాన్ని నిశితంగా గమనించండి. ఒక లక్ష్యాన్ని ఎంపిక చేసుకోండి. ముందుగా మీరు ఏం చేయాలనుకుంటున్నారో ఆలోచించండి. మీ గురించి మీరు తెలుసుకోండి. మీక్కావలసినదేమిటో తెలుసుకొని దానిని సాధించడమే విజయం. ప్రతి రోజు ఒకే టైమ్‌లో చదవండి. ఖాళీ టైమ్‌లో కంప్యూటర్ నేర్చుకోండి. మీ మనసంతా చదువుమీద పెట్టి మంచి మార్కులు తెచ్చుకొని గొప్ప వ్యక్తిగా మీరు మారినప్పుడు అదే మీ తల్లిదండ్రులకు ఆనందం.

వ్యాపారంలో నష్టపోయా...

నా వయసు 32 సంవత్సరాలు. నేను ఇంటర్ వరకు చదివాను. మ్యారేజ్ అయింది. నేను చిన్న వ్యాపారం చేస్తున్నాను. ఇంతకు ముందు కూడా చాలా నష్టపోయాను. ఇప్పుడూ అలాగే ఉంది. ఏం చేయాలో తోచడం లేదు. నేను ఏ నిర్ణయం తీసుకున్నా అది నష్టం కలిగిస్తోంది. మాది ఇప్పుడు ఉమ్మడి కుటుంబం. ఇంట్లో వారిని అడిగితే 'నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో. మాకు తెలియదు' అంటున్నారు. నాకు ఏం చేయాలో తెలియక ఆలోచిస్తుంటే తల తిరుగుతోంది. పెద్దలకు ఏం చెప్పాలో అర్థం కావడం లేదు. పరిష్కారం చూపించండి.

పవన్, హైదరాబాద్.

ఎంత మంచి వ్యాపారం చేసినా అనూహ్య లాభాలు గడించేవారు కొందరే. విజయం సాధించడానికి అడ్డ దారులు ఉండవు. తక్కువ పెట్టుబడి... తక్కువ శ్రమ... తక్కువ కాలంలో వ్యాపారంలో విజయం సాధించాలంటే అందుకు మాయలు మంత్రాలు వుండవు. వ్యాపార విజయానికి కావలసినవి శాస్త్రీయ దృక్పథం. వాణిజ్య మెలకువలు. మీరు వాటిని అవగాహన చేసుకోవాలి. అంతే కాకుండా వ్యాపారం అంతా నీకు అర్థం కావాలంటే సంఖ్యలను అర్థం చేసు కోవడం తెలియాలి. ఆ సంఖ్యలే మీరు పైకి ఎదుగుతున్నారో కిందికి జారుతున్నారో తెలిపే అంశాలు.

చనిపోవాలనిపిస్తుంది

నా వయస్సు 17 సంవత్సరాలు. నాకెటువంటి సమస్యలూ లేవు. చదువులో ఎప్పుడూ ముందుంటాను. స్నేహితులు, కుటుంబ సభ్యులకు నేనంటే చాలా ఇష్టం. కానీ అప్పుడప్పుడు మానసికంగా కుంగిపోతూ చనిపోవాలనుకుంటాను. ఏం జరుగుతుందో తెలియదు. ఒకసారి ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించడం కూడా జరిగింది.

స్వప్న, హైదరాబాద్.

ఇది చాలా ప్రమాదకర విషయం. ఇలాంటి మానసిక స్థితి వల్ల ప్రాణానికే ప్రమాదం. వెంటనే ఒక సైకియాట్రిస్టును సంప్రదించినట్లయితే ఇలాంటి 'మేజర్ డిప్రెసివ్ ఎపిసోడ్' పరిస్థితి నుంచి బయటపడవచ్చు. ఈ హఠాత్పరిణామాలకు కారణం మెదడులో సంభవించే సెరటోనిన్ రసాయనంలో వచ్చే మార్పులు. డిప్రెషన్ పైకి కనిపించకుండానే మనిషిని ఒక్కసారిగా మార్పులకు గురిచేసి ప్రమాదకర పరిస్థితుల్ని కలుగజేస్తుంది. వైద్య చికిత్స పొందడం తప్పనిసరి.



చందు

ప్రజా కవి అందెశ్రీ
అనుభవాల మాలిక

ఈరోజు ఎలాగైనా వీరింట్లో భోజనం చేయాలన్న దృఢ సంకల్పానికొచ్చాను. 'ఆకలౌతోంది.... అన్నం పెడతావా చంద్రక్కా' అని అడిగాను. 'పుట్టిన తర్వాత నన్ను అక్కా అని పిలిచినాళ్ళు లేరు. అక్కా అని పిలిచింది నన్నేనా!' అంటూ ఆమె గంట సేపు ఏడ్చింది. నీకన్నం పెడితే ఇతర కులాల వాళ్ళు చంపుతారని కంపించిపోయింది. 'హోటల్లో తినిపిస్తామయ్యా... మా ఇంట్లో మాత్రం వద్దయ్యా...' అంది.

'అక్కా అని పిలిచింది నన్నేనా!' అంటూ గంట ఏడ్చింది

మూడు వేల కులాల కంటే తక్కువ కులం ఒకటుంది. అది మాదిగలను ఆశ్రయించే 'దక్కలోళ్ళు'. పూర్వకాలంలో ముఖానికి ముసుగేసుకుని అన్నం అడుక్కునేవారట! అలాంటి వీరింట్లో భోజనం చేయాలన్న కోరిక కలిగింది. అలాగే దక్కలోళ్ళ అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలని ఆశ పడ్డాను. ఇదైతే నెరవేరలేదు గానీ ఆ ఇంట భోజనం చేశానన్న తృప్తి, ఆ తాలూకా తీపి జ్ఞాపకం మిగిలింది. నాలుగైదు ఏళ్ళ కిందట ప్రొఫెసర్ తిరుమలరావుగారు వరంగల్ జిల్లా నక్కల్ గ్రామంలో దక్కలోళ్ళతో ఐదు రోజుల సెమినార్ నిర్వహించారు. దక్కలోళ్ళలో రెండు రకాలుంటారు. పటమేసి మాదిగల చరిత్ర చెప్పే దక్కలోళ్ళు, మెట్ల కిన్నెర మీటుతూ గేయగాథలు పాడుకుంటూ బతుకెళ్ళదీసుకునేవారు మరొకరు. రెండోరకానికి చెందిన బాలన్న మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంటాడు. అతన్ని తీసుకొచ్చే బాధ్యతను ప్రొఫెసర్ నాకప్పగించారు. దక్కలోళ్ళ ఇంటికెళ్ళాను. ఈరోజు ఎలాగైనా వీరింట్లో భోజనం చేయాలన్న దృఢ సంకల్పానికొచ్చాను. 'ఆకలౌతోంది.... అన్నం పెడతావా చంద్రక్కా' అని అడిగాను. 'పుట్టిన తర్వాత నన్ను అక్కా అని పిలిచినాళ్ళు లేరు. అక్కా అని పిలిచింది నన్నేనా!' అంటూ ఆమె గంట సేపు ఏడ్చింది. నీకన్నం పెడితే ఇతర కులాల వాళ్ళు చంపుతారని కంపించిపోయింది. 'హోటల్లో తినిపిస్తామయ్యా... మా ఇంట్లో మాత్రం వద్దయ్యా...' అంది. నీ కాళ్ళు పట్టుకోమన్నా పట్టుకుంటాగానీ అన్నం పెట్టమన్నాను. దేవదత్తుని కథ విన్న దగ్గర్నుంచి నేను శాఖాహారిగా మారాను. ఆరోజు వాళ్ళు పందిని కోసుకున్నారు. ఏం వేసుకుని తినాలో అర్థం కాలేదు. రెండు వెల్లుల్లిపాయలు రోట్లో నూరి, దీంతో ఉడుకన్నం పెట్టమన్నాను. 20 ఏళ్ళనాటి నుంచీ ఎప్పుడు తీరుతుందా అనుకున్న చిరకాల వాంఛ తీరింది. దక్కలోళ్ళ ఇంట భోజనం చేసిన తృప్తి వర్ణనాతీతం.

అంటరాని ఇంట నుంచి వచ్చిన నేను యజ్ఞంలో రుత్వికునిగా కూర్చొన్న ఘట్టమూ, అన్ని జాతుల కంటే తక్కువగా చూసే దక్కలోళ్ళ ఇంట భోజనం చేయడం మర్చిపోలేని సంఘటనలు. అగ్రకులస్తులైన బాపనోళ్ళ నుంచీ అంటరాని వాళ్ళకే అంటరానివాళ్ళైన దక్కలోళ్ళ వరకూ అందరూ నాకు సమానమే.

చందస్సులో పద్యం రాయగలవా?

ఉప్పర పని చేయడానికి 79లో నిజామాబాద్ నుంచి భాగ్యనగరం వచ్చాను. అత్త గారింటికెళ్ళినపుడు ఓ చదువుకున్న పిల్లగాడు ఓ మాటన్నాడు. 'ఈ తాపుడు తూపుడు పాటలెన్నైనా రాయొచ్చు. కవినని విర్రవీగు తున్నావుగదా! చందస్సులో పద్యం రాయగలవా' అన్నాడు. నిజానికి ఆ చందస్సు గొడవేంటో తెలీదు. చాలా అవమానకరంగా ఫీలయ్యాను. పట్టుబట్టి టెన్త్ క్లాస్ పిల్లగాళ్ళ దగ్గర చందస్సు సూత్రాన్ని నేర్చుకున్నాను.

80 నుంచి 89 వరకూ పొట్ట కూటి కోసం తాపీ పని చేస్తూ, మరోవైపు ప్రపంచ, దేశీయ, స్థానిక ఉద్యమాలను ఆకళింపు చేసు కున్నాను. కాకపోతే ఎందులోనూ క్రియాశీల సభ్యత్వం లేదు.

అవకాశం రాకరాక వచ్చింది కానీ...

సినిమా పాటలు రాస్తేనే కవి... సినిమాల్లో పాడితేనే గాయకుడు... అన్న నేపథ్యం సంఘంలో గొప్పగా నాటుకుని పోయింది. ఎవ్వరికి కనిపించినా... ఎవ్వరితో మాట్లాడినా... 'నువ్వు సినిమాలకు రాశావా! సినిమాల్లో పాడావా!...' అని అడుగుతున్నారు. ఈ ఎత్తి పొడుపును ఎలాగైనా ఎదిరించాలనుకుంటున్న తరుణంలో ఒక మిత్రుని ద్వారా 'మార్గదర్శి' అనే సినిమాలో ఒక పాట రాసేందుకు అవకాశం వచ్చింది. అదే సమయంలో జబ్బు చేసిన నా కొడుకు చనిపోయిన బాధలో ఉన్నాను. సినిమాలో రాసే అవకాశం రాకరాక వచ్చింది కానీ, సహకరించి రాసేందుకు నా మనసు సిద్ధంగా లేదు. హృదయమంతా దుఃఖంతో బరువెక్కి ఉంది. పాటకు న్యాయం చేసే స్థితిలో లేను. ఎవరితోనైనా రాయించుకోండని చెప్పి వాళ్ళను పంపించేశాను. మళ్ళీ రెండు నెలల తర్వాత వచ్చి రాయమని అడిగారు. అనాథ పిల్లల మీద పాట రాశాను.

'అవ్వలేక... అయ్యలేక... ఆయలేక...
బూయి లేక...
ఆదుకునే దిక్కులేని అనాథలం...
అగ్గి బొగ్గు రాయి రప్ప చేతిలోన చిప్ప...
ఈ జగతికి మేమే పునాదులం... ' అంటూ రాశాను.

ఆ తర్వాత 'బాల ప్రపంచం', 'అమ్మో పోలీసోళ్ళు', 'ఆవారాగాడు, వంటి చిత్రాలకు పాటలు రాశాను. పరుచూరి బ్రదర్స్ దర్శకత్వంలో వచ్చిన 'సింగన్న' నా కెరీర్‌లో చెప్పుకోదగ్గ చిత్రం.

'గజిబిజి గారిడి గందరగోళం
లోకం చూడండన్నా...
లోకం పోకడ చూడండన్నా...
ఒరెరె కాలం చూడండన్నా...
కాలయములను చూడండన్నా...' అంటూ పాట రాశాను. ఈ చిత్రం మొదలు ఆర్. నారాయణమూర్తి నాపై దృష్టి పెట్టారు. ఆయన దర్శకత్వంలో వచ్చిన 'ఊరు మనదిరా'తో అందెశ్రీ పేరు ఉవ్వెత్తున లేసింది.

(మరిన్ని విశేషాలు పైవారం)



ఏదబ్బా...

హాయ్ పిడుగులూ! మీకోసం గాలిపటం పజిల్ తీసుకొచ్చామర్రా. ఇదిగో ఇక్కడ ఏడు గాలిపటాలున్నాయికదా. వాటి మీద ఆంగ్ల అక్షరాలు కూడా వున్నాయి. మీరేం చేయాలంటే... ఏ గాలిపటం డబ్బా ఏదో కనిపెట్టాలి. ఆ డబ్బా మీద ఆ గాలిపటం మీదున్న అక్షరం రాయాలి. మరి ఆలస్యం ఎందుకు మొదలెట్టండీ...

చుక్కలు కలిపేద్దాం



వేట ...ఆట

ఎవరి నీడ ఏది?

హాయ్! ఇక్కడ 1,2,3 అని ముగ్గురు పిల్లలు, వాళ్ల నీడలు వున్నాయి. ఎవరి నీడ ఏదో మీరు గుర్తించి చెప్పాలన్నమాట.

జవాబు: 1-సి, 2-ఎ, 3-బి.



E	R	K	H	J	N	B	S
S	H	S	W	I	N	G	S
A	O	E	U	Y	W	Q	L
N	Z	E	G	N	J	K	I
D	L	S	J	U	M	H	D
P	L	A	Y	T	I	M	E
I	H	W	E	R	T	Y	U
T	Y	T	R	F	H	J	L
C	H	I	L	D	R	E	N

SLIDE

SWINGS

CHILDREN

SANDPIT

SEESAW

PLAYTIME

ఆ ఆరు పదాలు ఎక్కడున్నాయోచ్

ఇదిగో చిన్నారులూ...
ఈ ఆంగ్ల అక్షరాలలో ఆరు పదాలు దాక్కున్నాయి.
మీరేం చేయాలంటే
వాటిని కనిపెట్టి సున్నా చుట్టాలి. అంతే. కాకపోతే
అడ్డంగా...నిలువుగా ... క్రాస్‌గా...ఇలా
ఎట్లాగైనా వుండొచ్చు.

చూసి గీసెయ్యండి





మీకు కాపీ కొట్టడం బాగా వచ్చా... అది కూడా ఒక ఆర్టేనర్రా. ఇదిగో ఇవాళ మీరు ఆ పని విజయవంతంగా చేయాలి. అప్పడే మీకు బొమ్మ వేయడం వస్తుంది. ఇదిగో పైన గళ్లల్లో వున్న ఆవు, మేక బొమ్మను కింది గళ్లల్లో వెయ్యాలి. జాగ్రత్తగా ... పరిశీలించి వెయ్యండే.



బి. లావణ్య
6వ తరగతి,
జడ్.పి.పి.ఎస్.ఎస్,
జాలూరుపాడు,
ఖమ్మం.

ఎల్. సత్యనారాయణ
7వ తరగతి,
కంచరాం,
శ్రీ సరస్వతీ విద్యాలయం,
రాజాం మండలం.



సి.హెచ్. సౌందర్య
7వ తరగతి,
ప్రగతిబాల విద్యాలయం,
తాడేపల్లి, గుంటూరు.

బి. నాగరాజు,
9వ తరగతి,
రవీంద్రనాథ్ ఠాగూర్ విద్యాలయం,
వైరా.

ఎం. కోటేశ్వరరావు





వందేళ్లు- వంద డాలర్లు

విలాసవంతమైన జీవితం గడుపుతూ డబ్బుకు ఇబ్బందులు పడుతున్న పెద్దమనిషి విలియం నాక్స్ ఆ ఆర్కే, ఆ వ్యక్తి ఇవ్వచూపిన పదివేల పౌండ్ల సొమ్ముకు ఆశపడిన విలాసాల ఇరాన్ రాజు కేవలం పదివేల పౌండ్లకు ఇరాన్‌లోని చమురు సంపదలను విదేశాలకు విక్రయించారంటే ఆశ్చర్యం కలుగుతోంది కదూ? అదే వందేళ్ల ఇరాన్ చమురు కథ. ఒకరోజు కేవలం చలిమంట వేసుకొనేందుకు మాత్రమే ఉపయోగించిన ఆ చమురు ధరలు నేడు ప్రపంచంలో మంటలు రేపుతున్నాయి. పీపా ధర వంద డాలర్లకు చేరింది.

ఇల్లు తగులబడుతుంటే చుట్ట కాల్చుకొనేందుకు బోలెడు కట్టెలు దొరికాయని ఒకడు సంతోషపడ్డాడట. అలాంటి వాడే న్యూయార్క్‌లోని రిచర్డ్ ఏరియన్స్. పెరుగుతున్న చమురు ధరలతో ఎలా నెట్టుకు రావాలా అని ప్రపంచదేశాలు ఆందోళన చెందుతున్నాయి. అయితే ఈపెద్దమనిషికి మాత్రం తన పేరు చరిత్రలో నిలిచిపోవాలన్న కోరిక కలిగింది. అదే తడవుగా ప్రపంచ చమురు మార్కెట్‌లో బ్యారల్ (159 లీటర్ల ముడిచమురు పట్టే పీపా) ఒకటికి వంద డాలర్ల చొప్పున కొనుగోలు చేసి అన్నంతపనీ చేశాడు. దాంతో ప్రపంచమంతా ఒక్కసారిగా ఉలిక్కి పడింది. బ్యారల్ ధర ఇప్పుడు వంద డాలర్లకు లోపుగా ఉన్నప్పటికీ ఏ క్షణంలో అయినా అంతకు మించి పెరగవచ్చనే ఆందోళన వ్యక్తం అవుతోంది. 'ధనమూలం మిదం జగత్' అని పెద్దలన్నారు గాని ఇప్పుడు ఆ స్థానాన్ని చమురు ఆక్రమిస్తోంది. అందుకే ఎక్కడ చమురు నిల్వలుంటే ఆదేశాలను ఆక్రమించుకొనేందుకు అమెరికా అనేక అఘాయిత్యాలకు పాల్పడుతోంది.

ఇంతకీ ఈ చమురు లేకపోతే ప్రపంచం పుట్టి మునుగుతుందా? చమురు లేనపుడు మానవాళి మనుగడ సాగించలేదా? మరి అలాంటపుడు దాని కోసం ఎందుకిన్ని ఘోరాలు? నేరాలు? వాణిజ్య స్థాయిలో చమురును వెలికితీసి వినియోగించటం ఈ ఏడాది మే16 నాటికి వందేళ్ల క్రితం ప్రారంభమైంది. అందుకు వంద సంవత్సరాల్లో పీపా ధర వంద డాలర్లకు పెరుగుతుందా అని చాలామంది చాలా కాలం నుంచి ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం 97-98 డాలర్ల మధ్య ధర ఉంది. వంద డాలర్లకు కొన్న తొలి వ్యాపారిగా పేరు తెచ్చుకోవాలనుకున్న ఏరియన్స్‌కు ఆ లావాదేవీలో కొన్న చమురును తిరిగి 100 డాలర్ల లోపు ధరలో విక్రయించగా 600 డాలర్ల నష్టం వచ్చింది. గతేడాది ప్రారంభంలో పీపా ధర 50 డాలర్లు ఉండగా అప్పటినుంచి రెట్టింపు పెరిగింది. చమురు ధర పెరుగుతున్న కొద్దీ పశ్చిమాసియాలో ప్రధాన ఉత్పత్తిదారుగా ఉన్న ఇరాన్‌కు అమెరికా దురాక్రమణ ప్రమాదం పెరుగుతోంది. చమురును చౌకగా అందించటం పశ్చిమదేశాలు ముఖ్యంగా అమెరికా అభివృద్ధిలో కీలకపాత్ర వహించింది. అందువలన ధరలు పెరగటం పేదదేశాలకే కాక ధనిక దేశాలకు కూడా నష్టదాయకమే. అందుకే అమెరికా ఉత్పత్తి, ధరలను కూడా తన అదుపులోకి తెచ్చుకోవాలని చూస్తోంది. అందుకోసం ప్రపంచంలోని వనరులన్నింటినీ తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని నిరంతరం ప్రయత్నిస్తోంది.

ప్రపంచంలో ఇరాన్ ఒక కీలకమైన వ్యూహాత్మక ప్రాంతంలో ఉంది. మధ్య ఆసియా, పర్షియన్ గల్ఫ్ కూడలిలో ఉంది. దూరప్రాచ్యం నుంచి రవాణా అయ్యే చమురు టాంకర్లన్నీ హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించాల్సి ఉంది. అందుకే ప్రతిరోజూ ఇరాన్ పతాక వార్తల్లో ఉంటోంది. ఇరాన్‌లో 1908 మే నెలలో చమురును తొలిసారి కనుగొన్నారు. తరువాతే ఇరాక్, సౌదీ అరేబియా తదితర ప్రాంతాలలో అంతకంటే ఎక్కువ చమురు బయట పడింది. చమురును కనుగొన్న వందేళ్ల పండగను జరుపుకొనేందుకు ఇరాన్ సన్నద్ధం అవుతుండగా అణ్వాయుధాలను తయారు చేస్తున్నదనే నిర్ధారణగాని ఆరోపణతో అమెరికా అనేక ఆంక్షలకు పూనుకోవటమే గాక దాడులు చేసేందుకు కాలు దువ్వుతోంది. ఇప్పటివరకు కనుగొన్న చమురు నిల్వల అంచనా



ఆంగ్లో - ఇరానియన్ ఆయిల్ కంపెని

చమురు చరిత్ర

దాదాపు నాలుగువేల సంవత్సరాల క్రితం బాబిలోన్ నగర నిర్మాణ సమయంలో ఈసస్ ఉపనది అయిన యూఫ్రెటస్ తీరాన చమురు నిల్వలు బయటపడ్డాయని హెరోడోటస్ తన రచనల్లో పేర్కొన్నాడు. ఆ చమురును నాటి సమాజంలోని ధనికులు దీపాలు వెలిగించుకొనేందుకు, వైద్య అవసరాలకు వినియోగించినట్లు చరిత్ర నమోదైంది.

తొలి చమురుబావులు క్రీస్తు పూర్వం 347వ సంవత్సరం అంతకు ముందు చైనాలో తవ్వినట్లు, వాటి లోతు 800 అడుగుల వరకు ఉన్నట్లు తెలుస్తోంది. బావుల తవ్వకానికి వెదురు బొంగులను వినియోగించారు. ఏడవ శతాబ్దంలో చమురును జపనీయులు మండే నీరుగా పిలిచారు. ఎనిమిదవ శతాబ్దంలో జరిగిన బాగ్దాద్ నగర నిర్మాణ సమయంలో వీధులను సమీపంలోని చమురు బావులనుండి తీసిన తారుతో నిర్మించారు. తొమ్మిదవ శతాబ్దంలో మధ్య ఆసియాలోని బాకు, అజర్‌బైజాన్ ప్రాంతంలో చమురుబావులను తవ్వారు. ఈ ప్రాంతంలోని చమురు నుంచి పర్షియా రసాయనిక శాస్త్రవేత్త అల్ రజీ కిరోసిన్, ఇతర రసాయనాలను తయారు చేసినట్లు పదమూడవ శతాబ్దంలో మార్కోపోలో తన రచనల్లో పేర్కొన్నారు. అమెరికా ఖండంలో ట్రినిడాడ్ పిచ్ సరస్సు ప్రాంతంలో 1595లో చమురు గురించి పేర్కొన్నారు. ఇలా అనేక ప్రాంతాల్లో చమురు నిల్వలను కనుగొన్నప్పటికీ ప్రధానంగా దానిని కిరోసిన్ తయారు చేసేందుకు, దీపాలు వెలిగించేందుకు, ఇళ్లను వెచ్చగా ఉంచుకొనేందుకు అవసరమైన మంటలు వేసుకొనేందుకు వినియోగించారు. అమెరికాలోని పెన్సిల్వేనియా సెనెకా ఆయిల్ కంపెనీ 1859లో రోజుకు 25 పీపాలు ఉత్పత్తి చేసింది.

ముడి చమురు సరఫరా నిమిత్తం వేస్తున్న పైపులైన్





చమురు క్షేత్రాలు

ప్రకారం ప్రపంచంలోని ప్రతి వంద పీపాల చమురులో ఇరాన్ వాటా 11.6 పీపాలు ఉంది. ఇరాన్ చమురుకు సామ్రాజ్యవాదానికి ఎంతో సంబంధం ఉంది. దాని గురించి తెలుసుకోబోయే ముందు చమురు కథేమిటో తెలుసుకుందాం !

అంతా చమురు మహిమ

ఇరాన్ షా 1901లో బ్రిటన్ జాతీయుడు విలియం నాక్స్ డి ఆర్సేను ఇరాన్‌లో చమురు కనుగొనవలసిందిగా కోరుతూ కొన్ని రాయితీలు ఇస్తూ ఉత్తరువులు జారీ చేశాడు. ఏడు సంవత్సరాల తరువాత చమురు కనుగొన్నారు. దానిని వాణిజ్య స్థాయిలో విక్రయించటానికి 1909 ఏప్రిల్ 14న ఆంగ్లో -పర్షియన్ ఆయిల్ కంపెనీని ఏర్పాటు చేశారు. మొదటి ప్రపంచ యుద్ధ సమయానికి ఈ కంపెనీని బ్రిటన్ ప్రభుత్వం తన ఆధీనంలోకి తెచ్చుకుంది. తరువాత దానిని బ్రిటీష్ పెట్రోలియం(బిపి)గా పేరు మార్చింది. చమురు వ్యాపారంలో లాభాలు రావటంతో ఇరాన్‌లోని జాతీయ శక్తులు చమురు సంపదలను జాతీయం చేయాలన్న డిమాండ్‌ను ముందుకు తెచ్చారు. దాంతో రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు ఇరాన్ వాటాను పెంచుతూ ఆంగ్లో -ఇరానియన్ ఆయిల్ కంపెనీని ఏర్పాటు చేశారు. రెండవ ప్రపంచ యుద్ధంలో బ్రిటన్ బలహీన పడటంతో జాతీయకరణ డిమాండ్ మరింత పెరిగింది. పశ్చిమ దేశాల అనుకూల ప్రధాని అలీ రాజమరాను 1951 మార్చి నెలలో హత్య చేశారు. మరుసటి నెలలోనే చమురు కంపెనీలను ఇరాన్ ప్రభుత్వం జాతీయం చేసింది. ఇరాన్ రాజు దేశం విడిచి పోవాల్సి వచ్చింది. మహమ్మద్ మొసాద్ నూతన ప్రధానిగా ఎన్నికయ్యారు. ఇరాన్ రాజకీయంగా నాటి సోవియట్‌కు దగ్గర కావటంతో బ్రిటన్-అమెరికా సామ్రాజ్యవాదులు కుట్ర చేసి మొసాద్ ప్రభుత్వాన్ని కూలదోసి తమ అనుకూల ఫజులుల్లా జహేదీని గద్దె నెక్కించారు. తిరిగి మాజీ రాజును ఇరాన్ రప్పించారు. ఇదంతా ఇరాన్ చమురు సంపదలపై అదుపు సాధించుకొనేందుకే.

ఆసక్తికరమైన కలయిక

అతనో న్యాయవాది కుమారుడు. ఉరిశిక్షను రద్దు చేసి బ్రిటన్ నుంచి ఆస్ట్రేలియాకు ప్రవాసం పంపిన ఒక దొంగ కుమారులు మరో ఇద్దరు. ఈ ముగ్గురి కలయిక ప్రపంచంలో ఒక పెద్ద కంపెనీ ఆవిర్భావానికి నాంది పలికింది. ఇంగ్లండ్‌లో 1849 అక్టోబర్ 11న జన్మించిన విలియం నాక్స్ డి ఆర్సే ఒక లాయర్, కుటుంబంతో కలిసి ఆస్ట్రేలియా వచ్చాడు. ఫెడరిక్ థామస్, ఎడ్విన్ అనే సోదరులు ఉరిశిక్ష పడిన ఒక దొంగ కుమారులు. బ్రిటీష్‌ప్రభుత్వం ఉరిని రద్దు చేసి ఆస్ట్రేలియాకు ప్రవాసం పంపింది. ఇంతకీ నేరం ఏమిటనుకున్నారు. ఒక టైలర్ నుంచి కొంత వస్త్రాన్ని తస్కరించటమే. ఆస్ట్రేలియా వచ్చిన తరువాత థామస్ సోదరులు ఆ పని ఈ పనీ చేసి చివరికి ఒక చోట బంగారు గనిని కనుగొన్నారు. అయితే బంగారాన్ని పూర్తి స్థాయిలో వెలికి తీసేందుకు వారి వద్ద తగినంత పెట్టుబడి లేదు. దాంతో వారు ఒక బ్యాంకు మేనేజర్‌తో న్యాయవాది నాక్స్ డిఆర్సేను సంప్రదించారు. వారు నలుగురు కలిసి రెండువేల పౌండ్ల పెట్టుబడితో ఒక సిండికేట్‌గా ఏర్పడ్డారు. కొంతకాలం గడిచిన తరువాత వివాదాలు తలెత్తటంతో 1884లో మోర్గన్ సోదరులు కంపెనీ నుంచి విడిపోవాలని నిర్ణయించుకున్నారు. వారి వాటాగా లక్ష పౌండ్లు తీసుకొని బయటకు వచ్చారు. దాంతో డి ఆర్సే కోర్టు కేసులను ఎదుర్కొని బంగారు కంపెనీని తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు. ఒక్కొక్క వాటా పౌండ్ వంతున పదిలక్షల వాటాలతో కంపెనీని ఏర్పాటు చేశాడు. తరువాత ధరలు పెరగటంతో కోటీశ్వరుడయ్యాడు. ఆస్ట్రేలియా నుంచి బ్రిటన్‌కు వెళ్లిపోవటం మంచిదని భావించి బ్రిటన్ వచ్చాడు. చేతినిండా డబ్బుండటంతో విలాసాల్లో మునిగి తేలాడు. డబ్బు కరిగిపోతున్న సమయంలో కొత్త గనులేమైనా ఉంటే కనుగొంటే మంచిదని డి ఆర్సే స్నేహితులు పోరు పెట్టారు. అలాంటిదేమైనా చెయ్యకపోతే జేబులో షిల్లింగులు కూడా ఉండవని గ్రహించిన సమయంలో ప్రభుత్వమే పర్షియా ప్రాంతంలో చమురు నిల్వలను కనుగొనమని కోరింది.

ఇదే సమయానికి పర్షియా (నేటి ఇరాన్) రాజుగా ఉన్న ముజఫర్ ఆల్ దిన్ షా ఓజార్ ఫ్రాన్స్ పర్యటనకు రష్యన్ జార్లనుంచి భారీగా అప్పుతీసుకున్నాడు. అక్కడికి వెళ్లి సినిమా పరిజ్ఞానం కొనుగోలు చేసి సినిమాలు తీసి తన రాజభవనంలో ప్రదర్శించాలనుకున్నాడు. ఈ నవాబు గారికి కూడా ఖర్చు చేయటంలో చేతికి ఎముక లేదు. ఎవరు అప్పిస్తారా అని ఎదురు చూస్తున్న సమయంలో బ్రిటన్ నుంచి వచ్చి డిఆర్సే ప్రతిపాదన మంచి వాటంగా కనిపించింది. కేవలం పదివేల పౌండ్లు తీసుకొని దేశంలోని ఐదు ప్రాంతాల్లో మినహా దేశమంతటా అరవై సంవత్సరాల పాటు చమురు కనుగొనేందుకు, బయటకు తీసి విక్రయించుకొనేందుకు డిఆర్సేకు అనుమతి

పది ఒపెక్ దేశాల్లో అంకెల్లో చమురు

పీపాల్లో (బి-బిలియన్) (మి-మిలియన్)(వే-వేలు)

దేశం	నిల్వలు	వెలికి తీస్తున్నది (రోజుకు)	అమెరికా దిగుమతి
సౌదీ	264.2(బి)	8.78(మి)	1,611(వే)
ఇరాక్	112.5	2.45	795
యుఏఇ	97.8	2.42	21
కువాయిట్	96.5	2.15	237
ఇరాన్	89.7	3.82	-
వెనిజులా	77.7	3.07	1,291
లిబియా	29.5	1.44	-
నైజీరియా	22.5	2.26	842
కతార్	15.2	0.81	-
అల్జీరియా	9.2	1.45	11
ఇండోనేషియా	5	1.79	40

పది ఒపెక్ దేశాల్లో ప్రపంచంలోని 82శాతం చమురు నిల్వలున్నాయి.ప్రపంచ వినియోగంలో 54శాతం ఒక్క అమెరికాలోనే జరుగుతోంది. అందుకే ప్రపంచ చమురునంతటినీ తన సొంతం చేసుకోవాలని అమెరికా పూనుకుంది. ఇతర దేశాల్లో రష్యాలో 50, అమెరికాలో 22, చైనా, బ్రిటన్,నార్వే, మెక్సికో, బ్రెజిల్, కెనడా, అర్జెంటీనాల్లో పది చొప్పున, ఇతర అన్ని దేశాల్లో 30బిలియన్ల పీపాల నిల్వలున్నట్లు ఇప్పటి వరకు కనుగొన్న వివరాలు వెల్లడించాయి.

పత్రం రాశిచ్చాడు. ఏడేళ్ల తరువాత 1908లో డిఆర్కే చమురు కనుగొని అందుకోసం బ్రిటీష్ పెట్రోలియం కంపెనీని ఏర్పాటు చేశాడు. ఈ ప్రారంభం తరువాత పశ్చిమాసియా స్వరూపమే మారిపోయింది. చివరికి బ్రిటీష్ సామ్రాజ్యవాదులు ఆ చమురుకోసం ఏకంగా పర్షియానే ఆక్రమించారు. చమురు రాయితీలను రద్దు చేయాలని, చమురు సంపదలను జాతీయం చేయాలని కోరిన ఇరాన్ నాయకులను అధికారం నుంచి కూలదోయటం, హత్య చేయటం వర్తమాన చరిత్ర. బ్రిటన్ బలహీన పడిన తరువాత ఆ స్థానాన్ని అమెరికా ఆక్రమించింది. అయాతుల్లా ఖొమేనీ నాయకత్వంలో అమెరికా అనుకూల పాలకులను తరిమికొట్టిన తరవాత చమురు కంపెనీలను జాతీయం చేశాడు. తమ వద్ద చమురు కొనుగోలు చేసిన వారు డాలర్లకు బదులు యూరోల్లో చెల్లించాలని ఇరాన్ నిర్ణయించింది.

పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటం

చమురు ధరలు పెరుగుతున్నాయా ఆందోళన పడకండి! పీపా ధర వంద డాలర్లు ఎక్కువేమీ కాదు ! అంటున్నది ఎవరో తెలుసా పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ(ఒపెక్) ప్రస్తుత అధ్యక్షుడు చకీబ్ ఖలీల్. ధరలు పెరిగే కొద్దీ ఆ దేశాలకు పండగే. మరొకవైపు వినియోగించే దేశాలకు ప్రాణసంకటంగా మారుతోంది. పరిస్థితి ఇలా ఉంటే అమెరికాలోని పాలకవర్గం ఆలోచనలు మరో విధంగా ఉన్నాయి. అక్కడ నిరుద్యోగశాతం ఐదుశాతానికి చేరింది. పలు

కంపెనీల వాటాల ధరలు కుప్పకూలిపోతున్నాయి. మాంద్యం గురించి ప్రతి చోటా వినిపిస్తోంది. అయితే అక్కడి మీడియాకు ఇవేమీ పట్టలేదు. అధ్యక్ష ఎన్నికల గురించి జరుపుతున్న చర్చల్లో అణు ఉగ్రవాదం గురించి ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ఆల్ ఖైదా అణుబాంబు దాడి జరిపితే అమెరికా ఎలా ఎదుర్కొంటుంది అని ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ పాకిస్థాన్ నుంచి అణుబాంబులను అమెరికాకు తరలిస్తుండగా మధ్యలో అవి ఆల్‌ఖైదా చేతిలో పడితే ఏం చేస్తారు అన్న ప్రశ్నలను ఒక వ్యాఖ్యాత సంధించారు. అంటే జేమ్స్‌బాండ్ సినిమా మాదిరిగా ఉంటుందన్న బిల్డప్ ఇచ్చాడన్నమాట. నిజానికి ఇప్పుడు అమెరికా భయపడుతున్న ఆల్ ఖైదా గురించి కానేకాదు. న్యూయార్క్‌లోని ప్రపంచ వాణిజ్య కేంద్రంపై దాడి జరిగిన సమయంలో పీపా చమురు ధర కేవలం ఇరవై డాలర్లే ఉంది. ఇప్పుడు వందడాలర్లకు చేరుకోవటమే అమెరికాను ఆందోళనకు గురి చేస్తోంది. ధర పెరుగుతున్న కొలదీ చమురు సంపదలను స్వాహాచేసే కుట్రలు, దాడులను అమెరికా ఎక్కువ చేస్తోంది. దానికి వేసిన ముసుగు 'ఉగ్రవాదంపై పోరు'. వాణిజ్య కేంద్రంపై దాడి తరువాత ఆల్ ఖైదా 65దేశాలకు విస్తరించిందని సిఐఏ తన రహస్య నివేదికలో పేర్కొన్నది. ఉగ్రవాదంపై పోరు అనేక కంపెనీలకు ఒక పెద్ద సంపాదన వనరుగా తయారైంది. కన్సల్టెంట్లు తామర తంపరగా పుట్టుకొచ్చారు. ఉగ్రవాదులు దాడులు చేసినపుడు ఎలా తప్పించుకోవాలి? ఎలా నిఘావేయాలి? భద్రతా సిబ్బందిని ఎలా నియమించుకోవాలి? అనే అంశాలపై వారు సలహాలిచ్చి డాలర్లు వసూలు చేస్తున్నారు.

వెనుకటికి ఏడుగురు అంధులను ఏనుగు ఎలా ఉంటుందో వర్ణించమని అడిగారట. పాదాలను పట్టుకున్న వాడు స్థంభంలా ఉంటుందని, చెవులను తడిమినవాడు చేటలా ఉంటుందని, తోకను పట్టుకున్న తాడులా ఉంటుందని ఇలా ఎవరికి తోచింది వారు చెప్పారన్న కథ తెలిసిందే. అమెరికా మీడియా తీరు కూడా అలాగే ఉంది. ప్రతి పరిణామానికి ఉగ్రవాదంపై పోరుకు ముడిపెట్టి అమెరికా చేస్తున్న దుర్మార్గాలను సమర్ధించేందుకు పూనుకుంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక ఈనెల రెండున చేసిన వ్యాఖ్య అందుకు అద్దం పడుతోంది. ఆఫ్రికాలోని కెన్యాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో అక్రమాలు జరిగాయి. ఆ సందర్భంగా జరిగిన హింసాకాండ కారణంగా అమెరికా జరుపుతున్న ఉగ్రవాద వ్యతిరేక పోరు స్ఫూర్తికి విఘాతం కలిగిందని వ్యాఖ్యాత పేర్కొన్నారు. బోడిగుండుకు మోకాలికి ముడి పెట్టటం అంటే ఇదే.





చమురు రిగ్

ఆరోగ్యం

ప్రొ॥కె.ఎస్.రత్నాకర్,

చీఫ్ ఆఫ్ లాబ్, గ్లోబల్ హాస్పిటల్స్,

హైదరాబాద్ .



బయాప్సీ ఎందుకంటే...

రక్త పరీక్షల గురించి చాలా మందికి తెలుసుగానీ ధాతు పరీక్షల గురించి చాలా తక్కువ మందికి తెలుసు. రక్త పరీక్షలలో కేవలం మౌలికమైన మార్పులు కనిపిస్తాయి. కానీ ధాతు (టీష్యూ) పరీక్షల్లో కణాల యొక్క స్థితిగతులే కాకుండా వాటి పరిసరాలలో మార్పుల్నీ తెలుసుకోవచ్చు. వ్యాధి తీవ్రతే కాకుండా చికిత్స వల్ల అందే పునర్నిర్మాణ మార్పుల్నీ అంచనా వేయవచ్చు. అన్నింటికీ మించి కణాలలోని క్యాన్సర్ లక్షణాల్ని గుర్తించవచ్చు.

ఈ ధాతువులు రోగి శరీరం నుంచి తీయడం జరుగుతుంది. కాబట్టి దానిని బయాప్సీ అంటారు. 'బయో' అంటే 'లైఫ్'. 'ఆప్సీ' అంటే ఇన్‌స్పెక్షన్'. ప్రాణం ఉండగానే జరిపే ధాతు పరీక్ష ఇది. ఈ పరీక్ష వల్ల రోగికి కొద్దిగా ఇబ్బంది. అయినా కూలంకషంగా వ్యాధి నిర్ణయం జరుగుతుంది. అన్ని పరీక్షల అంతిమ ధ్యేయం అదే కదా!!

సరైన వైద్యం అందాలంటే ఇది తప్పనిసరి

సరైన వైద్యానికి మూలం ఈ పరీక్షలు. ఈ పరీక్ష విధానాలు వ్యాధి సోకిన అవయవం పై ఆధారపడి ఉంటుంది. కనిపించే కణితి రూపంలో ఉన్నప్పుడు, చిన్న పరిమాణంలో వున్నప్పుడు పూర్తిగా తీసి పరీక్షించవచ్చు. దానిని 'ఎక్సిషన్ బయాప్సీ' అంటారు. కణితి పెద్దదైన సందర్భాలలో ఒక చిన్న భాగాన్ని మాత్రమే తీసి పరీక్షలకు పంపుతారు. దానిని 'ఇన్సిషన్ బయాప్సీ' అంటారు.

వాటి పరీక్షా ఫలితాలు తెలుసుకోవడానికి కనీసం 48 గంటలు లేక 72 గంటలు పట్టవచ్చు. అందుకోసమని త్వరితగతిన వ్యాధిని గుర్తించాలంటే ఇంజెక్షన్‌కి ఉపయోగించే సూదితోనే ఆ కణితిలోని కణాలను తీయడం జరుగుతుంది. దానిని 'ఫైన్ నీడిల్ యాస్పిరేషన్ బయాప్సీ' అని పిలుస్తారు.

ఇలాంటి ప్రత్యేకమైన సూదులతో దేహంలోని అంతర్భాగాలలోని కణ సముదాయాల్ని తీసి పరిశీలించవచ్చు. అవే లివర్ బయాప్సీ, కిడ్నీ బయాప్సీ లాంటివి.

లోపలి భాగాల్లో బయాప్సీ సరిగా చేయాలంటే గైడెన్స్ కోసం ఒక్కొక్కసారి అల్ట్రా సౌండ్, సిటీ స్కాన్ లాంటివి ఉపయోగించాల్సి వస్తుంది.

అసలు ఈ బయాప్సీ పరీక్ష ఎలా జరుగుతుందంటే తీసిన ధాతువుల్ని తగు రీతిలో వుంచేందుకు కొన్ని రసాయనిక ద్రవాల్ని వాడతారు. వాటిని 'ఫిక్సేటివ్స్' అంటారు.

వాటి పరిమాణం, తీసిన ధాతువులకన్నా సుమారు పదింతలు వుండాలి. లేదా కణాల స్థితులలో మార్పులు వచ్చి పరీక్షకు అడ్డంకిగా మారుతుంది.

ఆ తర్వాత ఈ ధాతువుల్ని వివిధ రసాయన ద్రవాలలో మాన్యువల్‌గా గాని, ఆటోమేటిక్ మెషీన్‌ల ద్వారా గాని పంపి చివరగా చిన్న చిన్న మైనపు బాక్స్‌లోకి అమర్చడం జరుగుతుంది. గట్టి పడిన తర్వాత యంత్ర సాయంతో సన్నటి రేకుల పరిమాణంలో ఈ ధాతువుల్ని పొరలుగా కత్తిరించడం జరుగుతుంది.

ఆ తర్వాత రంగు ద్రవాలలో గ్లాస్ సైడ్స్‌పై తీసిన ధాతు మైనపు రేకుల్ని రసాయనాల సహాయంతో వర్ణీకృతం చేయడం జరుగుతుంది. అప్పుడు మైక్రో స్కోప్ ద్వారా పరీక్షకు అనుకూలమవుతుంది. ఈ ధాతు పరీక్షలతో పాటు కొన్ని ప్రత్యేక పరీక్షలు చేయాల్సి వస్తుంది.

ఉదాహరణకు క్రిమి నిర్ధారణ, క్యాన్సర్ లక్షణాలు, వ్యాధి తీవ్రత మొదలైనవి కొన్ని అంశాలు.

కణ పరీక్షలో నిష్ణాతులైన వైద్యులు వ్యాధి నిర్ణయమే కాకుండా, వ్యాధి తీవ్రత, చికిత్సా మార్గాల్ని కూడా సూచించగలుగుతారు. స్థూలంగా కణ పరీక్ష సరైన చికిత్సకు అత్యున్నత విధానం. ❄





కథ

చేదు ఫలం

జీవన్

'రేషను కారట్టూ పోట్వలూ దీస్కోని తాశీలాపీసుకు రమ్మనె. ఆడ ఏందో కాయితాల మీన పోట్వలతికిచ్చి ఏలు ముద్దర్లేపిచ్చుకోని కూకోపెట్టి కూకోపెట్టి పొద్దుగుంకేయాల తాశిల్దారు లేడు. రేపు రాండనిరి. రేపు ఎల్లుండాయె. ఎల్లుండి... అట్ల... అట్ల.... పొద్దున బోవుడు మాపటేలకి ఇంటికి జేరుడు. పది రోజులపాయె... పదేనుపాయె.. ఇరవై పాయె... రోజుకొచ్చె అయిదారుపాయె..... యాష్టకొచ్చి వదిలేస్తిమి. పుణ్ణానికిబోతె పాపమెదురైనట్టు పించను రాకపోతే పాయె అప్ప మిగిలె....'

ఆ గాజు కళ్ళవేపు పరిశీలనగా చూశా. కన్నీరింకి ఎన్నేళ్ళయిందో ! ఎన్నింటికని ఏడుస్తూ కూర్చుంటారు. మొండి ప్రాణాలాయె. అన్నింటినీ భరిస్తూ బతుకు బండి లాగిస్తూనే ఉంటాయి.

చార్మినార్ ఎక్స్‌ప్రెస్ తెల్లవారు ఝామున దింపింది మా స్టేషన్‌లో. బయటి చలి అమితంగా బాధ పెడుతున్నది. వేడి వేడి చాయ్ తాగితే బాగుండేట్టనిపించింది. ఈ లోగా 'యాప్పుల్లా!' అనే సన్నటి కీచుగొంతు కేక వినిపించే సరికి అప్రయత్నంగా నాకాళ్ళు అటు లాక్కెళ్ళాయి. గోనె పట్టా మీద పేర్చిన వేపపుల్లలతో కూర్చునుంది ఓ ముసలమ్మ.

దగ్గరకు పోయి ఓ మంచి వేప్పుల్ల నెంపిక చేసుకొని 'ఎంతమ్మా' అని ప్రశ్నించా. 'ఆఠానా, అర్ధ' అని రెండు భాషల్లో ధర చెప్పింది. జేబులో చేయిపెట్టి చిల్లర నాణేలు వెదికి చివరికి రెండ్రూపాయల నాణెం ఆమె చేతిలో పెట్టా. 'శిల్లర్లేదు నాయెనా, అర్ధియ్యి' అన్నది. అంతకంటే తక్కువ చిల్లర నాణెం నా దగ్గర లేదు. మరో మూడ్రోజులైనా వాడుకోవచ్చని మొత్తం నాలుగు పుల్లలు ఎంపిక చేసుకొని నాలుగు తీసుకున్నా.

పంపు దగ్గర మోహం కడుక్కుని ...కాఫీ తాగి మెల్లగా ఇల్లు చేరేసరికి తెల్లవారుతున్నది.

❖ ❖ ❖

మా బాస్ చెన్నై వెళ్ళేందుకు రిజర్వేషన్ కోసం మరునాడు ఉదయం ఆఫీసు టైం కంటే ముందే బయల్దేరి స్టేషన్ కెళ్ళా. రిజర్వేషన్ తంతు ముగించుకొని బయటికొచ్చేసరికి ఆరుబయట ఎండలో కూర్చునుంది ముసలమ్మ. దాదాపు పది గంటలు కావస్తున్నది. ఇప్పుడింకా పుల్లలు కొనేవాళ్ళెవరుంటారబ్బా అనుకుంటూ దగ్గరకెళ్ళేసరికి ఓ వ్యక్తి మోటార్‌బైక్ ఆపి నిలబడ్డాడు. ముసలమ్మ పట్టా కింది చిల్లర లెక్కెట్టి "ఎనిమిదే వున్నయ్. మిగతాయి రేపు శెల్లు బెడ్తతే" అంది. 'నీ రెండ్రూపాల కొరకు మళ్ళొస్త పెట్రోలు కర్సు బెట్టుకొని - నక్రాల్జెయ్యకు' అంటూ చిందులు తొక్కుతున్నాడు. నేను ఓ రెండ్రూపాయల నాణెం చేతిలో పెట్టి పుల్లలెంపిక చేసుకుంటున్నా. ఆ నాణెం అతని చేతిలో పడిందో లేదో తుర్రుమన్నాడు. 'కనికారముండది దొంగకొడ్కులకి. ఒక్క పూటాగలేరు' అని గొణుక్కుంటున్నది. 'అప్పు పడ్డట్లు మాట్లాడ్తడేంది' అని ప్రశ్నిస్తే 'అప్పేనయ్యా' అని సమాధానం చెప్పింది. 'పది రూపాయలా' అంటే

'కాదు. ఒంద' అంది

'మరి పదే ఇస్తివి'

'మిత్తి అది'

ఎన్నెల్లకి?'

'ఎన్నెల్లకా ? ఒక్క నెలకే'

నూటికి నెలకు పది రూపాయలు వడ్డీనా? అదీ ఈ నిర్భాగ్యుల దగ్గర! 'ముసలమ్మా! ఏమనుకోనంటే ఒక మాట అడగనా?' అన్నా మెల్లగా. నా స్వరంలోని మృదుత్వం గమనించిందేమో 'అడుగు నాయెనా, శెప్పగలిగుంటే శెప్పనా?' అంది. 'అప్పెందుకు జేసినవ్?'

'పెన్సనిత్తదంట గద అనాదలకు సర్కారు. అదొస్తదని అప్పు చేసిన' అంది.

'ఒచ్చెనా మరి'!

'ఏదో సామెత జెబ్దరు సూడు. ఆశెకి పోతే ఉన్న గోశి పోయెనని. అట్లయ్యె నా పని!

'అంటె?'

'ఆ మజ్జెన అనాదలకు పెన్సనిస్తమని సర్కరోడు జెప్ప సూడు. అప్పుడు మా గూడెంలున్న ఓ పాతిక మందిమి జమగూడి-ఆ రామారావు గారి కాడికి బోతిమి'

'రామారావెవరు?' అన్నా అయనెవ రోనని

'ఆయనేనయ్యా! ఓట్ల పండుగలప్పుడూ మీటింగులప్పుడూ తలా పదో పాతికో శేతుల్లబెట్టి లారీలల్ల తోల్కబోతడు సూడు- ఆయినె! ఆయినె కాల్ల మీనవడి కడజాతోల్లంగదమేం, అందుకొరకు - ఎట్నయిన ఆపనేందో నువ్వేశేశి పెట్టాలె మాకు - దిక్కయిన దయివమయిన నువ్వేగద అంటిమి'

ఓహో ఇదేదో విచిత్రంగా అనిపించింది నాకు. నా కుతూహలాన్ని గమనించి 'ఇంతగా కాల్లాయేల్లా పడాల్నా, మీరంతా నా రెక్కల కింద శెప్పుల కిందన్నమాట. బతికెటోల్లు గద! ఆ మాత్తరం సాయం జెయ్యడం నాదరమం అనుకుంట- కాని కొద్దిగా కర్సవుద్దిరా నాగులూ అన్నడు మా కులపెద్ద నాగన్నతో, నాకెమోననుకునేవు అన్నడు మల్ల. ఎంటనే నాగన్న - అదేంది దొర - అంత తప్పుడు ముండకొడ్కులమా మేము అనె- సరెలె ఇప్పుడు ఎమ్మెల్యే గారి కాడికి పోతన్న - రేపు కలుపురా అనుకుంట మోటర్ సైకిలెక్కి తుర్రుమనె...'

తరువాత కథంతా మామూలె. రెండు మూడు రోజులు ఆయన చుట్టూ తిప్పుకున్న తరువాత ఆర్.ఐ.కీ ఆపైనున్నోడికీ ఖర్చవుతుందని తలా వందయినా సర్దండనీ మిగతాది నే చూసుకుంటాననీ హామీ యిచ్చాడు. వంద రూపాయలంటే మిగతా వాళ్ళకో లెక్కలోది కాదుగానీ బడుగు, దళిత నిత్య దరిద్రులకు తలకు మించిన భారమే. అయినా నెలకు రెండొందలొస్తాయన్న ఆశతో తలలు తాకట్టు పెట్టి అక్షరాల రెండున్నర వేలు నాగన్న ద్వారా

రామారావు గారనే పెద్ద మనిషికి ధారపోశారు. అటు తర్వాత.

'రేషను కారట్టూ పోట్వలూ దీస్కోని [illegible]కు రమ్మనె. ఆడ ఏందో కాయితాల మీ[illegible] పోట్వలతికిచ్చి ఏలు ముద్దర్లేపిచ్చుకోని కూ[illegible] కూకోపెట్టి పొద్దుగుంకేయాల తాశిల్దార[illegible] లేదు. రేపు రాండనిరి. రేపు ఎల్లుండాయె. ఎల్లుండి... అట్ల... అట్ల.... పొద్దున బోవుడు మాపటేలకి ఇంటికి జేరుడు. పది రోజులపాయె... పదేనుపాయె.. ఇరవై పాయె... రోజుకొచ్చె అయిదారుపాయె..... యాష్టకొచ్చి వదిలేస్తిమి. పుణ్ణానికిబోతె పాపమెదురైనట్టు పించను రాకపోతే పాయె అప్పు మిగిలె....'

ఆ గాజు కళ్ళవేపు పరిశీలనగా చూశా. కన్నీరింకి ఎన్నేళ్ళయిందో ! ఎన్నింటికని ఏడుస్తూ కూర్చుంటారు. మొండి ప్రాణాలాయె. అన్నింటినీ భరిస్తూ బతుకు బండి లాగిస్తూనే ఉంటాయి.

'అవును నీకెవరు లేరా ముసలమ్మా' అని అడిగితే-

'కొడుకున్నడు' - మంచోడే! పాడుకాలం ఆడేంజేస్తడు. అనాకాని ఆమ్దానితో పెల్లాంబిడ్డల కడుపులే నింపలేదాయె! ఇంక నాకేం బెడ్తడు శెప్పు!' అంటూ కుటుంబ, సామాజిక ఆర్థికాంశాల్ని తడిమింది. 'ఇంక నా పోరి మాటంటివా- అదే నా కడుపున బుట్టిన బిడ్డ. దాని గోస యిశారిస్తంటే కడుపు శించుకుంటె కాల్లమీన పడ్డట్టయితది!' అన్నది. మరి ఆ కన్నబిడ్డ ఘోస ఎట్లాంటిదో.

'ఏందో లేయ్యా, ఎన్నాల్లు శెప్పినా తరగని ఆగోతమిది. నీకు ఆఫీసు యాలైయుంటది. ఇంగబో నాయినా. నువ్వూ నీ పెల్లాం బిడ్డలూ సల్లంగుండంద్రి...' గోనె పట్టా మూసుకుంటూ ముసలమ్మ మూసుకుపోయిన నాహృదయ కవాటాలు తెరిపించింది.

'అమ్మా, ఏమనుకోనంటే...' అప్రయత్నంగానే నా నోటంట 'అమ్మ' అనే ఆత్మీయ పదం దొర్లింది.

"శెప్పు బిడ్డ' అన్నది బోసి నోటిలో చిరునవ్వులు పూయించి అంతే అనురాగంతో. పర్సులోంచి ఓ వంద రూపాయలు నోటు తీసి 'ఈ వందుంచు, రేపు వాడికిచ్చెయ్' అంటూ ఆమె చేతిలో పెట్టబోయా. తుపాను గాలికి వణికే పండుటాకులా చెయ్యి వెనక్కి తీసుకొని 'వద్దు బిడ్డా, ఏ జల్మల జేసిన ఎవని రుణమో ఈ జల్మంల ఇట్ల అగోరిస్తున్న. మల్ల నీ రునాన పడనా బిడ్డా!' అంది.

కర్మ సిద్ధాంతాన్ని ఎవరు ప్రబోధించారో గానీ ఈ దేశంలో అది నరనరాన జీర్ణించుకొని వికృత రూపంలో దర్శనమిస్తున్నది. ఓ నాలుగు మాటలతో నేను ఆమెను మార్చలేను.

'నీ వంద తీర్చెటందుకెన్నాల్లు పట్టాలె. ఆ పాటికి నేనుంటనో పోతనో'

'భయమేంలేదు. పదికాలాల పాటు బత్కుతవ్. నేను లేనా ఏందీ' అని నువ్వుకుంటూ బలవంతాన ఆ వంద రూపాయల నోటు ఆమె చేతిలో పెట్టా. అప్పుడు ఆ కళ్ళల్లో మెరిసిన మెరుపుని వర్ణించడం ఏకవి వల్లకూడా కాదు.

మరో రెండ్రోజుల తర్వాత- రాత్రి మా స్నేహితుణ్ణి జీ.టీ.కి ఎక్కించేందుకు రైల్వేస్టేషనుకెళ్ళా. కౌంటర్లో టికెట్టు తీసుకుం



'ఇక్కడ యాప్పల్ల లమ్ముకునే ముసలమ్మండేది చూడు. ఏది? ఎక్కడుంది?' అని అడిగా అతణ్ణి. 'ఎవరూ, బక్కమ్మా ఏంది?' అని అడిగాడు. ఆమె పేరు నాకు తెలియదాయె. 'అదే బక్కగుంటది చూడు. రోజా అదిగో అక్కడ కూర్చొని యాప్పల్లలమ్ముకుంటది'. అంటూ ఆనవాళ్ళు చెప్పా. 'ఆ! అదే, బక్కమ్మే. ఇంకేడ బక్కమ్మ నాయెనా. అది సచ్చి పదిరోజులాయె! అన్నాడు. 'ముసలమ్మ చనిపోయిందా!' మెదడులోని కణాలేవో స్తంభించాయి. శరీరమంతా వణుకు పుడుతున్నది. నిశ్చేష్టుణ్ణయి శూన్యంలోకి చూస్తుండిపోయా. 'కోట్లమంది అట్లాంటి వాళ్ళే వుంటారు' నా స్నేహితుడి మాటలు చెవుల్లో గింగురు మంటున్నాయ్.

టుండగానే బండి అరగంట ఆలశ్యమని అనౌన్స్‌మెంట్ వినిపించింది. సరే చేసేదేముంది - కాసేపు బయట నుంచుని కబుర్లు చెప్పుకుందామని ఇవతలకు రాగానే ఆరు బయట కూర్చుని ముసలమ్మ కనిపించింది. డిసెంబరు మాసం సగం గడిచిపోవడంతో మంచు విపరీతంగా కురుస్తున్నది. దానికి తోడు చలిగాలులు. అకాలవర్షానికి తడిసి ముద్దయి ముడుచుకున్న గువ్వలా వణికి పోతున్నది ముసలమ్మ. నేను దగ్గరకు పోయేసరికి తల పైకెత్తి 'బాగేనా అయ్యా' అంటూ పలకరించింది.

'ఏంది ముసలమ్మా, ఇప్పుడూ - ఇక్కడా' ఎట్ల ప్రశ్నించాలో తెలియక నేను. 'తెల్లారగట్ల మా వూర్నుంచి యీడికొచ్చే దెల్లయ్యా-అందుకొరకు' అన్నది. 'ఇప్పుడొచ్చి తెల్లార్లు ఈణ్ణే వుంటవా' అని ప్రశ్నిస్తుంటే నా పక్కనున్న స్నేహితుడు 'అవన్నీ నీకెందుకురా' అన్నట్లు కొరకొర చూస్తున్నాడు నా వంక. 'సందేలకొచ్చి ఈన్నే పంట. యాప్పల్లలమ్ముకొని ఎండబద్దంక ఇంటికి బోత' అంటున్నది ముసురుతున్న దోమల్ని తోలుకుంటూ.

జబ్బపట్టి లాక్కుపోతున్నంత పన్జేస్తూ నాలుగడుగులేయంగానే నా స్నేహితుడు అన్నాడు 'ఎవర్రా ఆమె? ఏమవుతుంది నీకు? అని 'ఎవరోరా పాపం, ఈ ముసలమ్మను చూస్తే జాలేస్తున్నది...' ఇంకా ఏదో చెప్ప బోతుంటే 'సర్లే నోర్మూసుకో! కోట్ల మంది వుంటారిట్లాంటి దరిద్రులీదేశంలో, కళ్ళు మూసుకొని పోవాలంతే!' అన్నాడు కటువుగా లోపలికి దారితీస్తూ.

బండికోసం నిరీక్షిస్తూ, ప్లాట్‌ఫాం మీద నిలబడి ఉన్నప్పుడు వాడు ఏవేవో మాట్లాడుతూనే వున్నాడు. నాలుగంకెల కంపెనీ జీతభత్యాల గురించీ, విదేశీ ఉద్యోగావకాశాల గురించీ, షేర్ మార్కెట్ల గురించీ ఉరకలేస్తున్న సెన్సెక్స్ గురించీ, రెక్కలు కట్టుకుని వాలుతున్న ఫారిన్ ఇన్వెస్టుమెంట్ల గురించీ నోరుమూయకుండా చెపుతూనే ఉన్నాడు.

బండి వచ్చి ప్లాట్‌ఫాం మీద ఆగడంతో వాడి వాగ్ధాటి ఆగిపోయింది. ఏసీ కంపార్ట్‌మెంట్లోకి ఎక్కి 'నెక్స్ట్ మంత్ అమెరికా, కెనడా టూరుంది. రాగానే కలుద్దాంలే' అంటూ చెయ్యూపాడు. నాకెందుకో చెయ్యూపబుద్ధికాలేదు.

బయటికొస్తుంటే తేనెతుట్టెలా బుర్రని తొలిచేస్తున్న ఆలోచనలు.. కోట్ల కొద్దీ సంపదలు కొద్ది మంది చేతుల్లో. లక్షల మందికి నాలుగో అయిదో అంకెల జీతాలు. ఆర్థికాభివృద్ధి అద్భుతం అంటూ ఆర్భాట ప్రకటనలు. మరోవైపు డెబ్బై సంవత్సరాలు దాటిన ఈ ముసలమ్మ లాంటి వాళ్ళు కోకొల్లలుగా - రోజుకు అయిదారు రూపాయలైనా గిట్టని నిర్భాగ్యులు... డెప్యుటేషన్ పై హెడ్డాఫీసుకి పదిహేను రోజులు పోవాల్సి వచ్చింది.

పొద్దున్నే లేచి మొహం కడుక్కుంటుంటే ముసలమ్మ గుర్తుకొచ్చింది. ఎట్లుందో ఏమో! ఆ ముసలమ్మతో ఏదో ఆత్మీయ బంధం ఏర్పడినట్టనిపించింది. వెంటనే వెళ్ళి చూడాలనిపించింది. బయల్దేరా.

రైల్వే స్టేషన్ కెళ్ళేసరికి ఏదో బండి ఆగి ఉంది. అంతటా రద్దీగా సందడి సందడిగా వుంది. మెల్లగా తోవ చేసుకొని ముసలమ్మ కూర్చునే చోటుకెళ్ళా. ఆ స్థానంలో ఓ ముసలి బిచ్చగాడు కూర్చుని అడుక్కుంటున్నాడు. బండెళ్ళిపోవడంతో రద్దీ తగ్గింది. రెండు ప్లాట్‌ఫాములూ ఈ చివరి నుండి ఆచివరిదాకా, టికెటు కౌంటర్ల దగ్గరా ఎంత గాలించినా ముసలమ్మ కనిపించలేదు. మళ్ళీ బయటకొచ్చి చూస్తే కొంచెం దూరంలో వేప్పల్లలమ్ముకుంటూ ఓ ముసలాయన కనిపించాడు. దగ్గరకెళ్ళే సరికి 'యాప్పల్లా, నాయనా' అనడిగాడు. 'ఇక్కడ యాప్పల్ల లమ్ముకునే ముసలమ్మండేది చూడు. ఏది? ఎక్కడుంది?' అని అడిగా అతణ్ణి. 'ఎవరూ, బక్కమ్మా ఏంది?' అని అడిగాడు. ఆమె పేరు నాకు తెలియదాయె. 'అదే బక్కగుంటది చూడు. రోజా అదిగో అక్కడ కూర్చొని యాప్పల్లలమ్ముకుంటది'. అంటూ ఆనవాళ్ళు చెప్పా. 'ఆ! అదే, బక్కమ్మే. ఇంకేడ బక్కమ్మ నాయెనా. అది సచ్చి పదిరోజులాయె! అన్నాడు. 'ముసలమ్మ చనిపోయిందా!' మెదడులోని కణాలేవో స్తంభించాయి. శరీరమంతా వణుకు పుడుతున్నది. నిశ్చేష్టుణ్ణయి శూన్యంలోకి చూస్తుండిపోయా. 'కోట్లమంది అట్లాంటి వాళ్ళే వుంటారు' నా స్నేహితుడి మాటలు చెవుల్లో గింగురు మంటున్నాయ్. 'అందర్నీ ఏం చేయగలం?' ఏమి చేయలేమా! అసలు ముసలమ్మ ఎందుకు చనిపోయింది? దుమ్ములో.. ధూళిలో.. ఉచ్చల్లో.. ఉమ్ముల్లో .. ఆకలితో అనారోగ్యంతో గుండెలు పిండే దిగులుతో - ఎందుకు చావదు?

అప్పటి నుండి ఎప్పుడు నోట్లో వేప్పుల్ల వేసుకున్నా చేదు చేదుగా ఆ ముసలమ్మే జ్ఞాపకమొస్తుంది.

❋

డా॥ జె.పి.వైద్య

కోమల గీత సరాగాలు...!

'బ్రహ్మయ్యా! ఓ బ్రహ్మయ్యా' - 'పెళ్ళి చేసి చూడు' చిత్రం కోసం కోమల గారు ఉడత సరోజిని, కె. రాణితో కలిసి గానం చేశారు. పరమానందయ్య శిష్యుల కథ, రక్త కన్నీరు, జయసింహ, తెనాలి రామకృష్ణ, పిల్లలు తెచ్చిన చల్లని రాజ్యం, భక్త ప్రహ్లాద, దీక్ష, రహస్యం, వసంతసేన, భక్త మార్కండేయ, ప్రేమ, పేదరైతు, పుట్టిల్లు, పిచ్చి పుల్లయ్య, భూకైలాస్, మాయలమారి, పెళ్ళి కూతురు, చండీరాణి, పాండురంగ మహత్యం లాంటి అనేక చిత్రాల్లో 'కోమల' గారి కోమల గీతాల తేనెలూరు స్వరమాధురి అలనాటి తరాన్ని పులకరింప చేసింది.

ప్రయాణంలో బడలికను పోగొట్టి సేదతీరేలా నీడనిచ్చి ఆదుకుంటాయి వృక్షాలు.. ఒకవైపు నేరుగా ఆకాశంలోకి దూసుకుపోయి, మబ్బులతో ముచ్చట్లు చెపుతున్నట్టు కన్పించినా, అప్పుడో ఆకునూ, ఇప్పుడో రెమ్మనూ వూపి, తమ ఆస్తిత్వాన్ని తెలియ చేసుకుంటాయి.

ఆకులూ, రెమ్మలూ అడవుల్లో సృష్టించే కమనీయ శాస్త్రీయ సంగీతం అది.

వాటికి నేల మీద వ్యాపించిన దుమ్మూధూళితో పనిలేదు. సంబంధమూ లేదు. కాని, ఎప్పుడో 1950 ప్రాంతంలో అంటే నేటికి దాదాపు 57 సంవత్సరాల క్రితం 'ప్రకృతి' సోయగాలతో అలంకరించుకున్న పదలాలిత్యాలూ అందాల గీతాలై 'ఆకులో ఆకునై... పూవులో పూవునై పదధూళులే పదివేలు' అంటూ శ్రావ్యంగా వినిపించి అందమైన, చిరస్మరణీయమైన గీతాలై వెల్లి విరిశాయి.

ఆ గీతాలు నేటికీ అలనాటి తరాల వారికి 'అపురూపమైన కానుకలై' నిలిచిపోయాయి.

"పదములే చాలును
రామా-నీ
పద ధూళులే పదివేలు
నీ పదములు చాలును రామా!
నీ పదమంటిన పాదుకలు-మ
మ్మాదుకొని ఈ జగమేలు
నీ దయ గౌతమి గంగా- రామయ
నీ దాసులు మునుగంగా -
నా బ్రతుకొక నావ
దానిని నడిపే తండ్రివి నీవు కావా
॥నీ॥
కోవెల లోనికి రాలేను
నువు కోరిన కానుక తేలేను
నిను గానక నిముషము మనలేను
నువు కనబడితే నిను కనలేను
॥నీ॥

ఇన్నేళ్ళకు కూడా 'తాజా పిల్ల తెమ్మెర' లా మనసును ఊయల్లో వూపే ఆ అందాల పద విన్యాసాలు 'దేవులపల్లి కృష్ణశాస్త్రి'వి. సంగీతం రసాలూరు 'సాలూరి రాజేశ్వర రావు'ది, చిత్రం అలనాటి 'బంగారు పంజరం'. నిరాడంబరమూ, నిర్మలమూ అయిన ఆ గాన మాధుర్యం "ఎ.పి. కోమల'ది.

పార్థ సారథి, లక్ష్మి దంపతుల అల్లారు ముద్దు బిడ్డ - చాలా రోజులు ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో 'సంగీతం' స్వరాలతో పునీత వాతావరణం సృష్టించిన విదూషీమణి.

'నాకు భక్తి రసం అంటేనే చాలా ఇష్టం. విషాద గీతాలంటే అంతగా ఇష్టం ఉండదు. అందుకే సాధ్యమైనంత వరకు నా గీతాలన్నీ భక్తి గీతాలే కావాలని కోరుకుంటాను' అని సామాన్యంగా పలికే 'కోమల'కి 'రత్న కాంతి', 'భవప్రియ' లాంటి రాగాలు చాలా ఇష్టం.

మనస్సుల్లో సున్నితత్వం....
పలుకుల్లో లాలిత్యం....
గుండెల్లో ఆత్మీయత....
పదాల్లో అనురాగాలు...

అందుకే గొంతులో ఝుంఝూనాదం వీచినట్టు., రసాలూరు తొనల శ్రావ్యత అడుగడుగునా తొంగి చూస్తుంది.

శాస్త్రీయ సంగీతం ఎడల ఉన్న మక్కువ, ఆసక్తి, బహుశా సినిమా నేపథ్య సంగీతం పట్ల అంతగా ప్రదర్శించలేదు ఆవిడ.

కాని, గానం చేసిన పాటలూ, గీతాలూ అన్నీ ఇప్పటికీ సంగీత ప్రియులకు తేనీటి విందులే.

మారుతున్న సినిమా పోకడలకు అనుగుణంగా ఆమె గొంతు 'రాజకీయం' చేయలేదు.

శాస్త్రీయ సంగీతం జిలుగులు ఎక్కువగా ఉన్న రేడియో సంగీతానికే ఎక్కువగా అంటుకుపోయినట్టు కన్పిస్తుంది. ఎప్పుడో, ఎవరో పిలిచి 'ఈ గీతాలు పాడవమ్మా తల్లీ!' అంటే కళ్ళు మూసుకొని, భక్తి పారవశ్యంతో పాడి, తన మానాన తాను వెళ్ళిపోయేవారు కోమల గారు.

కొన్ని పాటలనూ, గీతాలనూ తలచుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుందాం. అలనాటి తరం వాళ్ళం మురిసిపోయినా, ఈ తరం వాళ్ళు కాస్త భృకుటి బిగించవచ్చు. ఈ తరం వాళ్ళ చెవులు పిండి, వాళ్ళ చెవుల్లో 'రీమేక్స్ నిరర్థకమైన లొల్లి సంగీతానికి' బదులు 'అసలు సిసలు భావ గీతాల అందాల'తో పరిచయం చేయవలసిన గురుతర బాధ్యత కూడా మనం మన భుజస్కంధాల మీద వేసుకోవాల్సిందే.

సుస్థిరమూ, నిత్యనూతనమూ అయిన శాస్త్రీయ సంగీతపు 'వేళ్ళను' గట్టి పునాదుల్లా నిలిపే 'ఉదతా భక్తి' కార్యక్రమాల్లో ఈ మాత్రం శ్రమ తీసుకోకపోతే ఎలా?

'తాళగ జాలనురా'- జావళి పద్ధతిలో సాగిన ఆ గీతం ఘంటసాల బలరామయ్య నిర్మించిన 'శ్రీ లక్ష్మమ్మ కథ' (1950) లోనిది. 'నీకు తగిన చిన్నదిరా' - ఫరజురాగం తిల్లానా!

సంగీతం 'సి. ఆర్. సుబ్బురామన్- వారి పేరు అర్థం కాని వాళ్ళు 'దేవదాసు' గీతాలను జ్ఞాపకం చేసుకోవాలి.

'మా తెనుగు తల్లికి మల్లెపూదండ' - 'సుదర్శనం' సంగీత సారథ్యంలో 'పరాశక్తి'

చిత్రం కోసం నాట్య గీతంగా గానం చేసిన అందాల గీతం. 'చిన్నారి చిట్టి పాపా! కన్నారి కనుపాపా' - 'పెంపుడు కొడుకు' చిత్రంలో సాలూరు రాజేశ్వర రావు సంగీతంలో రూపుదిద్దుకున్న పాట. ప్రజాదరణ పొందే గీతాల్లో భావయుక్తతా, అర్ద్రత ఎంత అవసరమో చాటి చెప్పిన గీతం అది.

'సరియా మాతో సమరా నిలబడగలడా'- 'దీపావళి' చిత్రంలోనిది. సంగీతం ఘంటసాల గారిది. అలాగే మరో గీతం 'చంద్రహారం' చిత్రంలోనిది. దాని సంగీతం కూడా ఘంటసాల గారిదే. అలాగే మరో గీతం 'చంద్రహారం' చిత్రం లోనిది - దాని సంగీతం కూడా ఘంటసాలదే'. 'సఖీ' అంటూ గానం చేసిన ఆ గీతంలోని అందాలు అర్థం కావాలంటే 'రికార్డ్' వెతికి చెవుల్లోని తుప్పు వదిలించుకునే ప్రయత్నం చెయ్యాల్సిందే మరి!

'బ్రహ్మయ్యా! ఓ బ్రహ్మయ్యా' - 'పెళ్ళి చేసి చూడు' చిత్రం కోసం కోమల గారు ఉడత సరోజిని, కె. రాణి గారితో కలిసి గానం చేశారు. పరమానందయ్య శిష్యుల కథ, రక్త కన్నీరు, జయసింహ, తెనాలి రామకృష్ణ, పిల్లలు తెచ్చిన చల్లని రాజ్యం, భక్త ప్రహ్లాద, దీక్ష, రహస్యం, వసంతసేన, భక్త మార్కండేయ, ప్రేమ, పేదరైతు, పుట్టిల్లు, పిచ్చి పుల్లయ్య, భూకైలాస్, మాయలమారి, పెళ్ళి కూతురు, చండీరాణి, పాండురంగ మహత్యం లాంటి అనేక చిత్రాల్లో 'కోమల' గారి కోమల గీతాల తేనెలూరు స్వరమాధురి అలనాటి తరాన్ని పులకరింప చేసింది.

సంగీతం అందించి ఆ గీతాలను అమర గీతాలు చేసిన సంగీతజ్ఞులూ చిన్నవాళ్ళు కారు. ఘంటసాల, మాస్టర్ వేణూ, సుదర్శనం, ఎమ్.ఎస్. విశ్వనాథన్ వంటి హేమాహేమీలు మనకు నేటికీ గర్వకారణాలు.మన వంటి జీవితాలకు వరద హస్తంలా ఆశీర్వదించిన అలనాటి సంగీతం దునియాను శాసించిన మంత్ర దండాలు వాళ్లవి. వాళ్ళవి సంగీత మంత్ర దండాలు.

'హిందీ సినీ ప్రపంచంలో లాగే - మన తెలుగు సినీ దునియాలోనూ కొంత మందికి రవ్వంత పిచ్చి ఉండేది. మంచి సినిమా తియ్యాలి అన్న భావం వాళ్ళ మెదళ్ళను తొలచి పారేసేది.

వాళ్ళు నటీనటుల కోసం, కొత్త కొత్త గాయనీ గాయకుల కోసం 'నిత్యాన్వేషణ' చేసే మహా ఓపిక ఉన్న 'మహానీయులు',

నాగయ్య గారు 'త్యాగయ్య' నిర్మించే రోజుల్లో ఇలాగే వెతికీ వెతికీ ఎడెనిమిదేళ్ళ 'కోమల'ను గాలించి మరీ పట్టుకున్నారు. కె. జమునా రాణి తో కలిసి ఎ.పి. కోమల అలా గానం చేసిన మొట్ట మొదటి గీతం - 'మధురానగరిలో' - అన్నదే! గాయనీ గాయకులు రేడియో నుంచి సినిమా ప్రపంచానికీ - సినిమాల్లోంచి రేడియోల 'నాలుగ్గోడల సౌండ్ ప్రూఫ్ దునియా'లోకి అటూ ఇటూ తిరిగే వారు.

కొంత మంది రేడియో నుంచి సినిమా కొచ్చి 'చిత్ర సీమ' నేలిన వాళ్ళు. కొందరు సినిమా కోసం పాడినా రేడియోకు అంటుకొని పోయిన వాళ్ళు.

1944 ప్రాంతంలో చిన్న ప్రాయంలో రేడియో కళాకారిణి, గాయనిలా స్థిరపడ్డ అదృష్టం 'ఏ.పి. కోమల'ది.

బాల్యంలో రాజమండ్రిలో జి. పైడి స్వామి అనే నాదస్వరాల విద్యాంసుడు కర్ణాటక సంగీతం 'స్వరాలతో' పరిచయం చేస్తే - మద్రాసు వచ్చాక ఎస్. నర్సింహులు గారు మెరుగులు దిద్దారు.

సంగీతం పాఠాలు నేర్చుకోక పోయినా, సరిగమల జోలికి వెళ్ళడానికి మన గొంతు జంకిపోయి వెనక్కి తగ్గినా, మరో సవాలక్ష కారణాలతో మనం స్టేజికి ఆమడ దూరం పారిపోయినా - ఆఖరుకు 'బాత్ రూం'లో వీర విహారం చేసిన 'అరివీర భయంకరులం'.

మనకు 'ఏ.పి. కోమల' గారు రసభరితంగా గానం చేసిన దేవులపల్లి గీతం 'ఆకులో ఆకునై... పూవులో పూవునై' ఒక్కటి చాలదూ? మనం గాయకులం కాకపోతే ఏమిటట?

'ఆర్ వుయ్ నాట్ ది బెస్ట్ లిజనర్స్ ?'

❊

దీనిపై మీ స్పందనను రచయితకు తెలియచేయవచ్చు.

ఫోన్ : 08732223622







ఆ ఆస్తి ఎవరికి దక్కుతుంది?

పాఠకులకు మనవి

మీకు లేదా మీవాళ్ళకు న్యాయ సంబంధమైన ఇబ్బందులేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి. న్యాయవాది శ్రీ జి.ఎల్.నరసింహారావు తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా: ప్రజాశక్తి, ఆదివారం అనుబంధం, స్ట్రీట్ నెంబర్: 1, అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

మా పెద్ద తాతగారు వీలునామా రాసి చనిపోయారు. ఆయనకు పిల్లలు లేరు. అందువలన వారి ఆస్తిని తన తమ్ముడి కొడుకుకు, వారి పిల్లలకు చెందేట్లు వీలునామా రాశారు. వీలునామా రాయించుకున్న అతనికి రెండు పెళ్ళిళ్లు అయ్యాయి. మొదటి భార్య చనిపోయింది. ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు, రెండవ భార్యకు ఇద్దరు పిల్లలు. ఒక అమ్మాయి. ఒక అబ్బాయి. అయితే మొదటి భార్య రెండవ కుమారుడు ఆరు నెలల క్రితం చనిపోయాడు. అతనికి పెళ్లి కాలేదు. అతనికి సంబంధించిన ఆస్తి అతని తండ్రికి చెందుతుందా? లేదా అతని అక్కలు, చెల్లెళ్ళు, తమ్ముళ్లకు చెందుతుందా?... అతని తల్లి 1994లో చనిపోయింది. అప్పటి నుంచి అతని తండ్రి పట్టించుకోకపోవడంతో తాతయ్య, నాయనమ్మలు వీరిని చేరదీశారు. రేషన్ కార్డుమీద వీరు తాతయ్య, నాయనమ్మలతో కలిసి ఉన్నట్లుగానే ఉంది. ఇతని తోబుట్టువులకు పెళ్ళిళ్ళు అయ్యి వెళ్ళిపోయారు. ఇతని అన్నకు కూడా పెళ్ళి అయింది. ఈ ఆస్తి తండ్రికి చెందుతుందా ? లేదా అతని అక్కలకు అన్నకు చెందుతుందా? మొదటి భార్య సంతానం అయిన మేము ముగ్గురం మా నాన్న కలిసి నాలుగు భాగాలుగా ఆస్తిని చేద్దాం...! అని అనుకున్నా అయితే మా నాన్న ఆడపిల్లలకు చెందదు అంటున్నాడు. ఇంకా రెండవ భార్య కుమారుడికీ చెందాలంటున్నాడు. పైగా ఈ ఆస్తి మా నాన్న తదనంతరం మాకు చెందుతుంది. అంటున్నాడు ఈ సమస్యలకు పరిష్కారం చెప్పగలరు.

ఎం. రవికుమార్, గన్నవరం.

వీలునామా ప్రకారం ఆస్తి, తమ్ముడి కొడుక్కి, పిల్లలకు అంటున్నారు. అతను చనిపోయింది ఎప్పుడు ? చనిపోయిన వెంటనే ఎవరి భాగం వారికి చేసుకోలేదా? చనిపోయాడు అంటున్నారు. అతనికి ఆ రోజు వరకు భాగం కేటాయిస్తే ఆ భాగం ఎవరికి పోవాలనేది సమస్య వస్తుంది. భాగ పంపిణీ జరపనట్లయితే, మిగిలిన తోబుట్టువులు... తల్లిదండ్రులకు ఎవరి వాటాలకనుకూలంగా వారి భాగ పంపిణీ జరుపవచ్చు. స్త్రీలకు కూడా పురుషులతో పాటే సమాన హక్కులుంటాయి. విల్లుని చక్కగా పరిశీలించి, విషయం తెలుకోవలసి ఉంటుంది. ముందుగా ఎవర్తైనా న్యాయవాదులకు ఆ విల్లు చూపించండి. వారు విల్లును బట్టి మీకు వివరిస్తారు.

అర్హత వున్నా ఉద్యోగం ఇవ్వరే!

25 సంవత్సరాలుగా విజయనగరంలో బ్యాక్‌లాగ్ ఎస్టీ లైబ్రేరియన్ పోస్టు ఖాళీగా వుంటోంది. నాకు అందుకు తగ్గ అర్హత వుంది. అయినా నాకు న్యాయం జరగలేదు. దయచేసి పరిష్కారం చెప్పండి.

జి. పద్మావతి, బి.పి కాలనీ, గరివిడి.

మీకున్న అర్హతలు ఖాళీ ఉన్న ఉద్యోగానికి సరిపోయే విధంగా వున్నాయా? అసలు ఆ భర్తీ కావలసిన ఉద్యోగం నోటిఫికేషన్ పడిందా? లేనట్లయితే వారికి భర్తీ అవసరం లేదా? ఒకవేళ డిపార్టుమెంటు వారు ఆ విషయం దాచిపెడితే మీరు హైకోర్టులో రిట్ దాఖలు చేసి, అసలు పోస్టు ఖాళీ ఉందా? భర్తీ అవసరం ఉందా? లేదా? మీకు అర్హతలుంటే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయించే ఉత్తర్వులు పొందచ్చు.

ఆ డబ్బు ఇస్తారా?

నాకు 2007 లో జె.పంగులూరులో యాక్సిడెంటు జరిగింది. మొదట నేను చిలకలూరిపేట గవర్నమెంటు హాస్పిటల్‌లో చేరాను. అక్కడ నాకు వైద్యానికి సరైన మందు లేక మా బంధువులు నన్ను ప్రైవేటు హాస్పిటల్‌లో చేర్పించారు. అంతకు ముందే మా అబ్బాయి ఆర్మీలో చేరి ఉన్నాడు. హాస్పిటల్ బిల్లులు మొత్తం ఉన్నాయి. దాదాపు 30,000 అయినాయి. మాకు దగ్గర్లో మిలటరీ హాస్పిటల్ లేదు. కావున మా అబ్బాయి ఆ డబ్బులకు క్లెయిమ్ చేయాలని అనుకుంటున్నాడు. మా దగ్గర చిలకలూరి పేటలో చేరినట్లు కాగితం ఉన్నది. దానికి ఇంకా ఏమి డ్యాకుమెంట్లు అవసరమౌతాయి? అలా కాకపోతే ఇదే కాగితంలో మేము క్లెయిమ్ చేయవచ్చా? అనేది తెల్పగలరు.

యస్. వి. రాజు, జె.పంగులూరు, ప్రకాశం జిల్లా.

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి తనకు వసతి కల్పించిన హాస్పిటల్లోనే చూపించుకోవలసి ఉంటుంది. వేరే హాస్పిటల్‌లో చూపించుకోవలసి వస్తే, ఆ అధికారం ఉన్న హాస్పిటల్ (మిలటరీ) వారే మిమ్మల్ని అక్కడికి పంపించవలసి ఉంటుంది. కానీ వీరు మీరనకున్న ఆసుపత్రికి వెళ్తే వారి అప్రూవల్లో ఆ ఆసుపత్రి లేనట్లయితే మీకు బిల్లు క్లెయిమ్ రిజక్ట్ అవుతుంది. మీకు ఆ అవకాశం లేనట్లయితే...మీది ఆక్సిడెంటు కావున ఆక్సిడెంటు పిటిషన్ వేసుకుని జిల్లా సివిల్ కోర్టులో వాహనాల పైన, లేదా ఇన్సూరెన్సుపైనా కేసు దఖలు పరిచి మీరు పెట్టిన ఖర్చుతోపాటు కొంత నష్ట పరిహారాన్ని కూడా పొందవచ్చు.



జి. ఎల్. నరసింహారావు
హైకోర్టున్యాయవాది, 9848994240

సేమ్యా ఉప్మా

కావలసిన పదార్థాలు

నూనె- 100 గ్రాములు , పచ్చి సెనగ పప్పు- 1 గరిట, కరివేపాకు - 2 రెమ్మలు, అల్లం- 1 అంగులం ముక్క, సేమ్యా - 250 గ్రాములు, ఆవాలు- 2 స్పూన్లు, ఉప్పు- సరిపడా, పచ్చిమిర్చి- 4, రెండు ఉల్లిగడ్డలు, రెండు చిన్నవి టమోటాలు

తయారు చేసే విధానం

మొదట సేమ్యాను వేడి బాండీలో వేయించి పెట్టుకోవాలి. అల్లం, మిర్చి ఉల్లిగడ్డలు తరిగి సిద్ధం చేసుకోవాలి. స్టౌ మీద బాండీ పెట్టి నూనె పోసి సెనగ పప్పు, ఆవాలు, కరివేపాకు, మిర్చి, అల్లం, ఉల్లి ముక్కలు వేసి అట్లకాడతో త్రిప్పి సరిపడా నీళ్లు పోసి ఉప్పు వేయాలి. ఇవి బాగా తెర్లాక సేమ్యా వేసి నీళ్లు ఇగిరే వరకు కలియ తిప్పుతూ వుండాలి. దించేటప్పుడు రెండు స్పూన్ల నెయ్యి వేస్తే బాగుంటుంది.

సన్‌దీప్ చికెన్

కావలసిన పదార్థాలు

చికెన్ - ఒక కిలో (బ్రాయిలర్ చికెన్)
కాశ్మీర్ మిరపకాయలు- 2-3
జీలకర్ర- 2 టీ స్పూన్లు
దాల్డా లేదా నూనె- 2 టీ స్పూన్లు
అల్లం, వెల్లుల్లి ముద్ద తగినంత
కొబ్బరి తురుము- 1/2 కప్పు
ధనియాలు- 2 టీ స్పూన్లు
గసగసాలు- 1 టీ స్పూను
ఉల్లిపాయ- 1 (సన్నగా తరిగినది)
గరమ్ మసాలా - తగినంత



తయారు చేసే విధానం

బాణలిలో నూనెవేసి వెల్లుల్లి ముద్దను వేయాలి. దానికి తరిగిన ఉల్లి ముక్కలు కలపాలి. కొబ్బరి తురుముతో మసాలాను కలిపి నూరిన ముద్దను దానికి చేర్చాలి. పై మిశ్రమానికి చికెన్ ముక్కలను కలిపి చక్కగా వేగాక, అప్పుడు రెండు కప్పుల నీటిని పొయ్యాలి. 20 నిమిషాలు వుడికాక ఉప్పును చేర్చండి. కొద్దిగా పసుపు పొడి కూడా జల్లాలి. ఇంకో 20 నిమిషాలు వుడికాక గరమ్ మసాలా పొడిని దానిపై జల్లాలి. మరో ఐదు నిమిషాలు ఉంచి దించాలి. వేడిగా వడ్డించండి.

క్యాలీ ఫ్లవర్ ఆవకాయ

కావలసిన పదార్థాలు

క్యాలీ ఫ్లవర్స్- 2, కారం- 2 కప్పులు, నూనె- 200 గ్రాములు
ఆవాలు - 25 గ్రాములు, పసుపు - చిటికెడు
నిమ్మకాయలు- 2, ఉప్పు- 1 కప్పు
వెల్లుల్లి పాయలు- 3, కరివేపాకు - 2 రెమ్మలు

తయారు చేసే విధానం

క్యాలీ ఫ్లవర్‌ని శుభ్రంగా చిన్న ముక్కలుగా కోసుకోవాలి. ఆవాలు పొడిగా దంచుకోవాలి. అలాగే మెంతులు కూడా వేయించి పొడి చేసుకోవాలి. ఈ రెండు పొడులు, ఉప్పు, కారం, పసుపు, వెల్లుల్లి తరిగి ఉంచిన ముక్కలకు పట్టించాలి. నిమ్మకాయ రసాన్ని గింజల్లేకుండా గిన్నెలోకి వడపోసి ఉంచుకోవాలి. పోపు గింజలు వేసుకొని ఈ పచ్చడితో కలిపి నిమ్మకాయ రసాన్ని కూడా కలపాలి. పులుపు చాలకుంటే ఇంకోంచెం నిమ్మరసాన్ని కలుపుకోవచ్చు.



కనిపించడంలేదు

ఒక అబ్బాయి ఇంటి నుంచి పోలీసు స్టేషన్‌కు ఫోన్ చేసి "ఇన్‌స్పెక్టర్ గారూ! మా అమ్మ, నాన్న కనిపించడం లేదు" అన్నాడు కంగారుగా.

అప్పుడు ఇన్‌స్పెక్టర్ "మీ అమ్మ నాన్న ఎక్కడికి వెళ్లారు?" అని అడిగితే

ఆ అబ్బాయి "సార్! వాళ్లు నన్ను వెతకడానికే వెళ్లారు" అని చెప్పాడు.

శ్వేత, శ్రీకాకుళం.

తల నొప్పి

పేషెంట్ : డాక్టర్, ఇది వరకు నాకు ఒక పక్కనే తల నొప్పి వస్తుండేది. ఇపుడు రెండు వైపులా వస్తోంది.

డాక్టర్ : ఎప్పటి నుండి ...!!

పేషెంట్ : రెండో పెళ్లి చేసుకున్నప్పటి నుండి ...!

నచ్చలేదు

ఇన్‌స్పెక్టర్: ఏరా దొంగ రాస్కెల్..! అదే బట్టల దుకాణంలో మూడు సార్లు దొంగతనం చేయడానికి నీకెన్ని గుండెలురా...?!

దొంగ : ఏం చేయమంటారు సార్..! మా ఆవిడకు ఒక పట్టాన చీరలు నచ్చవు. తొలిసారి దొంగిలించిన చీరలు నచ్చక పోతే.. అవి మార్చుకోవడానికి మరో రెండుసార్లు అక్కడే దొంగతనం చేయాల్సివచ్చింది.

మతిమరుపు

మాలతి: హలో కవితా...! మా ఆయన మతిమరుపుతో చచ్చిపోతున్నానే..!! మొన్న మార్కెట్‌కు వెళ్ళి వంకాయలు తెండి అంటే టెంకాయలు తెచ్చాడు.

కవిత: మీ ఆయన మా ఆయనకన్నా బెటర్ మాలతీ. మా వారు ఒకసారి నన్ను మార్కెట్‌లో చూసి దగ్గరికొచ్చి 'మిమ్మల్ని ఎక్కడో చూసినట్లుందండీ..!?' అన్నాడు.

నిద్రలో మాటలు

సరోజ : డాక్టర్‌గారూ! మావారు రాత్రి పూట నిద్రలో తెగ మాట్లాడేస్తున్నారు. ఈ రోగానికేదైనా మంచి మందివ్వండి సార్..!

డాక్టర్: మీ వారికి ప్రత్యేకించి మందు అక్కర్లేదమ్మా. పగటి పూట ఆయనకు మాట్లాడే అవకాశం ఇస్తే చాలు.

కామిడి సతీష్ రెడ్డి
పులిగిల్ల, పరకాల.

హాబీస్

(చిన్ననాటి స్నేహితులు ఇద్దరు పెద్దయ్యాక ఒకసారి అనుకోకుండా కలిసి, కబుర్లు చెప్పుకుంటున్నారు. అందులో ఒకతను పొలిటీషియన్, ఇంకొకతను పోస్టల్ ఉద్యోగి)

పొలిటీషియన్: ఇప్పుడు నీ హాబీస్ ఏమిట్రా?

పోస్టల్ ఉద్యోగి: స్టాంపులు సేకరించడం నా ముఖ్యమైన హాబీ, మరి నీ హాబీ..

పొలిటీషియన్: బ్లాక్‌మనీ పోగుచేయడం నా ముఖ్యమైన హాబీ.

పోస్టల్ ఉద్యోగి: ఆ...

ఎస్. వేణుగోపాల్, కరీంనగర్.

సంతకం

(జైల్లో ఇద్దరు ఖైదీలు మాట్లాడుకుంటున్నారు)

"నువ్వు జైలుకెందుకొచ్చావు?" ఆసక్తిగా అడిగాడు మొదటి ఖైదీ.

"దొంగ నోట్లు ముద్రించి పట్టుబడ్డాను" అన్నాడు రెండో ఖైదీ.

మొదటి ఖైదీ ఆశ్చర్యపోతూ "అరే! నేనూ నీలాగే పట్టుబడ్డాను. ఇంతకీ ఎలా దొరికావు నువ్వు?" అన్నాడు.

"నోటుపై గవర్నర్ సంతకం ఉండాల్సిన చోట తెలియక నా సంతకం పెట్టాను" పెద్దగా నవ్వాడు మొదటి ఖైదీ.

"మరి నువ్వో?" అన్నాడు రెండో ఖైదీ.

"తెలియక పదిహేను వందల నోటు ముద్రించాను" అని చెప్పాడు మొదటి ఖైదీ.

ఎస్.వేణుగోపాల్, కరీంనగర్.

నవ్వుల్-పువ్వుల్

చావలేదు

భర్త : డాక్టర్ గారు! నా భార్యకు ఒంట్లో బాగోలేదండి. మీరే ఏదో ఒకటి చేయాలి!

డాక్టర్ : హలో సార్..! నా దగ్గరికి వచ్చిన వారెవరూ ఇంతవరకు చావలేదులెండి... ఎందుకా భయం..!"

భర్త : అయ్యో....! అలాగయితే నేను వేరే దగ్గరికి వెళతానులెండి!

శేఖర్, నకిరేకల్.









అందంగా లేవా!

ప్రపంచంలో దాదాపు 1,80,000 జాతుల సీతాకోకచిలుకలూ, మాత్‌లూ ఉన్నాయి. అందులో 10 శాతం మాత్రమే సీతాకోకచిలుకలు. మాత్‌లు దాదాపు 140 మిలియన్ సంవత్సరాల క్రితం ఆవిర్భవించగా, సీతాకోక చిలుకలు వయ్యారంగా 40 మిలియన్ల సంవత్సరాల క్రితం పుట్టుకొచ్చాయి. మామూలుగా సీతాకోకచిలుకలు హైటెక్ ప్యాషన్‌తో ఉంటే మాత్‌లు మోటుగా ఉంటాయనుకుంటాం. కానీ ఇవి చూడండి! ఎంత అందంగా ఉన్నాయో!!

- యాజీవ్

సొంత గూడు



కథా నిలయం శ్రీకాకుళం

చూటీ

"భొ...భొ...భొ...తినండే మీ దుంపలు తెగ. బాగా తినండి. తిండి తింటేనే కండ కలదు. కండ కలిగితేనే ఆరోగ్యం కలదు...ఆరోగ్యం కలిగితేనే గుడ్లు పెట్టగలరు...భొ...భొ...భొ..." అంటూ కోళ్లఫారంలో కోళ్లకు వరుసగా దాణా విసురుతూ వెళ్లాడు పనివాడు. తర్వాత వాటి కోసం నీళ్లు కూడా పెట్టాడు.

కోళ్లన్నీ ఆబగా... ముక్కుతో ఆహారం తినసాగాయి. కానీ ఓ కోడిపిల్లకు మాత్రం ఎందుకో తినాలనిపించలేదు. అసలు దానికి ఈ మధ్య ఏ పనీ చేయాలనిపించడంలేదు. ఎప్పుడూ అదే కోళ్ల ఫారంలో అవే కోళ్ల మధ్య దాణా తింటూ...నీళ్లు తాగుతూ... గుడ్లు పెడుతూ... యాక్. జీవితం యమ బోర్‌గా వుంది. అసలు జైలు లాంటి కోళ్లఫారంలో ఎందుకుండాలి? బయటి ప్రపంచం ఎలా వుంటుంది? అక్కడ ఎవరెవరుంటారు? ఏమేం వుంటాయి? వంటివన్నీ తెలుసుకోవాలని కోరిక. ఆశ. కానీ తప్పించుకోవడానికే వుండదు. ఎప్పుడూ తలుపులు వేసి వుంటాయి. ఒకవేళ తమకు ఆహారం పెట్టడానికి పనివాళ్లు ఎవరైనా వచ్చినా వెంటనే తలుపు గడివేస్తారు. మళ్లీ వెళ్లేటప్పుడు జాగ్రత్తగా గడి పెట్టి వెళతారు.

దిగాలుగా వున్న కోడిపిల్ల మిగతావాటిని బాగా పరిశీలనగా చూసింది. అన్నీ తమ నేస్తాలతో ఆడుకుంటూ...కబుర్లు చెప్పుకుంటూ...కథలు చెప్పుకుంటూ... చెప్పించుకుంటూ...గడ్డిలో బద్ధకంగా కళ్లు తెరచుకొని నిద్రపోతూ...ఏం చేయాలో తెలియక ఆలోచిస్తూ... తినడానికి పెట్టిన దాణాను కాళ్లతో చిమ్మేస్తూ... ఇలా రకరకాలుగా కాలక్షేపం చేస్తున్నాయి. ఒక్కటి కూడా తన లాగా ఆలోచిస్తున్నట్టు కనిపించలేదు కోడిపిల్లకు. దిగాలుగా అలా ఫారమ్ పెద్దగేటు వైపు చూస్తూ వుంది. ఇంతలో పనివాడు తలుపు తీసుకొని దాణా గోతాన్ని లోపలికి తెస్తూ కనిపించాడు.

అదే మంచి సమయమనిపించింది కోడిపిల్లకు. "ఆ... వాడు ఆ గోతాన్ని లోపల దించాక తలుపు వేస్తాడు. అప్పటిదాకా ... తలుపు తెరిచే వుంటుంది. ఎంచక్కా తప్పించుకోవచ్చు" అనుకొని...మెల్లగా..చప్పుడు చెయ్యకుండా... బయటకు పరుగుతీసింది. ఎవరి ధ్యాసలో వారుండడంతో పనివాడికే కాదు... తోటి కోళ్లకు కూడా అది పారిపోయిన సంగతే తెలీదు.

* * *

కోళ్లఫారం నుంచి బయటకు రావడంతోనే కోడిపిల్లకు చాలా సంతోషంగా అనిపించింది. స్వేచ్ఛగా ఎక్కడికైనా వెళ్లొచ్చనుకుంది. రెక్కలు టపటపలాడిస్తూ సంతోషంగా ముందుకు కదిలింది. ఈలోగా ఓ చక్కటి బాతు అటుగా వచ్చింది. కోడిపిల్లను చూచి ముచ్చటపడి...

"ఏయ్! ఏంటి? మీ అమ్మానాన్నల దగ్గరనుంచి తప్పించుకొచ్చావా ఏంటి? ఒంటరిగా వున్నావు? ఇదిగో నీవు చిన్నపిల్లవి. నీకు శత్రువులు చాలా మంది వుంటారు. కాస్త జాగ్రత్తగా వుండాలి. అవునూ...నీకు ఈత కొట్టడం వచ్చా... ఎంచక్కా ఈ చెరువులో ఈత కొడదాం రా...భలే మజాగా వుంటుంది" అంటూ ఆహ్వానించింది. కానీ...మన కోడిపిల్లకు ఈత రాదాయె. ఏం చేస్తుంది పాపం. కొత్త నేస్తం ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరిస్తూ...'నాకూ రావాలనే వుంది. కానీ... ఫ్రెండ్స్ నాకోసం ఎదురు చూస్తుంటారు. నేను వెళ్లాలి' అంటూ ముందుకు నడిచింది.

చెట్ల మీద ఎగిరే తూనీగలు, సీతాకోకచిలుకలు.... కమ్మగా పాటలు పాడే కోయిలలు, వికారంగా అరిచే కాకులు... అన్నిటినీ వింతగా చూస్తూ... ముందుకు నడవసాగింది. ఈలోగా దానికి ఒక పిల్లి పిల్ల కనిపించింది. దాన్ని చూడగానే కోడిపిల్లకు ముచ్చటేసింది.

"హాయ్ పిల్లి బావా! బావున్నావా? నన్ను కోడిపిల్ల అంటారు. ఏదైనా ఆట ఆడుకుందాం వస్తావా?" అనడిగింది.

దానికి పిల్లి పిల్ల కాస్త నిరుత్సాహంగా మొహం పెట్టి..."నేను ఇప్పుడే నిద్ర లేచాను. బాగా ఆకలిగా వుంది. ఏదైనా కడుపులో ఎత్తు పడితేగానీ... ఆటలు..పాటలు..ఏవైనా. ముందు మాంచి ఎలుకను పట్టుకుందాం రా. నీకు కూడా భలే మజా వస్తుంది" అంది. కానీ కోడికి ఎలుక అంటే అస్సలు ఇష్టముండదు. పైగా అసహ్యం కూడా. అందుకే

"సర్సరి. నీకు ఆకలిగా వుందంటున్నావుగా. ముందు ఆహారం వెతుక్కొని తిను. తర్వాత ఆడుకుందాం. అందాక మా నేస్తాల దగ్గరకు వెళ్లి వస్తాను" అంటూ ముందుకు కదిలింది.

అలా ఎంతో మందిని కలుస్తూ మాట్లాడుతూ... ముందుకు వెళుతూ వుంది. కానీ కాళ్లు విపరీతంగా నొప్పులు పుట్టసాగాయి. విపరీతమైన ఆకలిగా వుంది. నోరంతా ఎండిపోయింది. అయినా మొండిగా ముందుకు నడుస్తూ వుంది. సరిగ్గా ఆ సమయంలో ఒక కుక్క పిల్ల కనిపించింది. దాన్ని చూడగానే ఎందుకో ...మంచిదానిలాగా అనిపించింది.

"నేస్తమా! నేను కోడిపిల్లను. నాకు ఆకలిగా వుంది. నిద్రకూడా వస్తోంది. నీ గూట్లో ఏమైనా తినడానికి వుందా?!" అనడిగింది.

"ఓ...ఆకలిగా వుందా! నాకు ఇందాక ఒక పెద్ద బొయిక కనిపించింది. అదిగో ఆ చెట్టు కింద గొయ్యి తీసి దాచి పెట్టాను. వెళ్లి తీసుకొని చప్పరించు. భలే మజాగా వుంటుంది. నాకు అలా తినడమంటే ఎంతో ఇష్టం. ఆ అన్నట్టు అది తిన్న తర్వాత ఆ గొయ్యిలోనే తొంగుంటే సరి" అంది కుక్క పిల్ల నోటివెంట కారుతున్న నీటిని మింగుతూ.

ఏంటో...కుక్క మాటలు కోడిపిల్లకు అస్సలు రుచించలేదు. తనకు ఏం కావాలో...తను ఏం తింటుందో... ఎక్కడ పడుకుంటుందో...ఎవరికీ అర్థం కావడంలేదు. తను ఇప్పటి వరకు జైలు అనుకున్న కోళ్లఫారానికి వెళితేనే నయం అనుకుని ...కాళ్లు నొప్పులు పుడుతున్నా...తిరుగుదారి పట్టింది నీరసంగా.

*